ప్రజాబలం

25.04.2024 గురువారం

# ముయిజ్జు జయకేతనం !

ఆదివారం ఏప్రిల్ 19, 2024న జరిగిన మాల్దీవుల పార్లమెంటు ఎన్నికల్లో విజేత చైనా అంటూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక శీర్షిక పెట్టింది. దాదాపు అన్ని పత్రికలూ చైనా అనుకూల పార్టీ సూపర్ మెజారిటీ సాధించినట్లు నివేదించాయి. పీపుల్స్ మజ్లిస్ (పార్లమెంటు)లోని 93 స్థానాలకు గాను (ఇది రాస్తున్న సమయానికి అధికారికంగా లెక్కింపు పూర్తి కాలేదు) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్‌సి), దాన్ని బలపరుస్తున్న వారికి 75, భారత అనుకూల మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీకి 15 స్థానాలు వచ్చినట్లు వార్తా సంస్థలు తెలిపాయి. మొత్తం 368 మంది పోటీ చేశారు. వారిలో 130 మంది స్వతంత్రులు కాగా మిగిలిన వారు ఏడు రాజకీయ పార్టీలకు చెందిన వారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మాల్దీవుల డెమోక్రటిక్ పార్టీ 45.83 శాతం ఓట్లతో 87 స్థానాలకు గాను 65 తెచ్చుకుంది. ఆ ఎన్నికల నాటికి నూతన పార్టీగా పిఎన్‌సి 6.63 శాతం ఓట్లు, మూడు సీట్లు తెచ్చుకుంది. గతేడాది సెప్టెంబరు 9న జరిగిన ఎన్నికల్లో ఎవరికీ అవసరమైన 50 .శాతంపైగా మెజారిటీ రాకపోవటంతో 30న జరిగిన తుది దఫా ఎన్నికల్లో ఈ పార్టీ నేత మహమ్మద్ ముయిజ్జు 54.04 శాతం ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు, నవంబరు 17న బాధ్యతలను స్వీకరించాడు. అధ్యక్ష ఎన్నికలు, తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. చిన్నదైనా పెద్దదైనా ఏ దేశంలోనూ విదేశాలతో సంబంధాల ప్రాతిపదికన ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు. చైనా–భారత్ మధ్య పోటీగా ఇక్కడ జరిగాయి. అందుకే అసలు విజేత చైనా అన్నట్లుగా వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ''అధ్యక్ష ఎన్నికలు తమ పౌరుల దేశ భక్తికి ఒక ప్రతిబింబమని, మా ఇరుగు పొరుగు వారు, భాగస్వాములు తమ స్వాతంత్ర్యం, సర్వసత్తాకతను పూర్తిగా గౌరవించాలని ఇచ్చిన ఒక పిలుపు" అని పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

పార్లమెంటు ఎన్నికలు మరింత తీవ్రంగా జరిగాయి. చైనా బిఆర్‌ఐ పథకం కింద పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన గత ప్రభుత్వంలో గృహశాఖ మంత్రిగా ముయిజ్జు పని చేశాడు. తాను అధికారానికి వస్తే రెండు దేశాల మధ్య మరో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతానని ఎంతో ముందుగానే ప్రకటించాడు. చెప్పినట్లుగానే భిన్నమైన రీతిలో వ్యవహరిస్తున్నాడు. గతంలో మాల్దీవుల్లో ఎవరు అధికారానికి వచ్చినా తొలి విదేశీ పర్యటన భారత్‌తోనే ప్రారంభమయ్యేది. అలాంటిది ముయిజ్జు తొలుత టర్కీ, తరువాత యుఏయి, చైనా పర్యటించాడు. 2019లో మనదేశంతో కుదుర్చుకున్న జల వాతావరణ (హైడ్రాలజీ) పరిశీలన పథకం నుంచి మాల్దీవులు వైదొలిగింది. అక్కడ ఉన్న కొద్ది మంది మన సైనికులను కూడా దశలవారీ మే 10వ తేదీలో వెనక్కు వెళ్లాలని కోరింది. రద్దీగా ఉండే తూర్పు–పశ్చిమ దేశాల నౌకా రవాణా మార్గంలో మాల్దీవులు కీలకమైన ప్రాంతంలో ఉంది. అమెరికా విశాల మిలిటరీ వ్యూహంలో హిందూ మహాసముద్రం ఎంతో ముఖ్యమైనది. బ్రిటీష్ ఆక్రమించిన మారిషస్‌కు చెందిన డిగో గార్సియా దీవులను అమెరికా తన ఆధీనంలోకి తెచ్చుకొని ఖాళీ చేసేందుకు మొరాయిస్తున్నది. అక్కడ ఒక సైనిక స్థావరాన్ని కూడా నిర్మించింది. మనదేశంలోని కన్యాకుమారికి ఆ దీవులు 1,796 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. అది మన దేశంతో పాటు పరిసరాల్లోని అన్ని దేశాలకూ ఆందోళన కలిగించే అంశమే. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం, అరేబియా సముద్ర ప్రాంతంలోని కొన్ని దేశాలు అమెరికా పట్టునుంచి విడివడటం, అవి క్రమంగా చైనాకు సన్నిహితం కావటం పశ్చిమ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. తమ విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు చేశాం తప్ప ఎవరివైపూ మొగ్గటం లేదని ముయిజ్జు ప్రకటించాడు.

మాల్దీవుల ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా 1965లో బ్రిటన్ ఆక్రమణ నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత మన దేశం అన్ని రంగాలలో దగ్గరయ్యేందుకు చూసింది. 1988లో దాదాపు రెండు వందల మంది తమిళ ఉగ్రవాదులు మాల్దీవులకు వెళ్లి నాటి అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ మీద తిరుగుబాటు చేసి కీలకమైన ప్రాంతాలన్నింటినీ పట్టుకున్నారు. తమను అదుకోవాలని అనేక దేశాలను గయూమ్ కోరినా ఎవరూ ముందుకు రాలేదు. భారత్ స్పందించింది, ఆపరేషన్ కాక్టస్ పేరుతో కుట్రను విఫలం చేసి అనేక మంది కుట్రదారులను కాల్చి చంపి, కొందరిని బందీలుగా పట్టుకుంది. అప్పటి నుంచి సంబంధాలు మరింతగా బలపడ్డాయి. తరువాత జరిగిన పరిణామాల్లో దీవుల ఆర్థిక సమస్యలను, పౌరుల జీవితాలను మెరుగుపరచటంలో పాలకుల వైఫల్యం కారణంగా జనంలో అసంతృప్తి తలెత్తింది. సరిగ్గా అదే సమయంలో చైనా తన బిఆర్‌ఐ పథకాన్ని ముందుకు తెచ్చింది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మాదిరి కఠినమైనవి కాకుండా సాధారణ షరతులతో ప్రాజెక్టులకు చైనా రుణాలు ఇచ్చింది. దాంతో 2013లో అధికారానికి వచ్చిన అబ్దుల్లా యామిన్ చైనాతో సంబంధాలను పెంచుకున్నాడు. 2018లో గెలిచిన ఇబ్రహీం సాలి భారత్‌కు పెద్ద పీట అనే విధానంతో మన దేశానికి సన్నిహితంగా భాగస్వామ్య ఒప్పందాలను చేసుకున్నాడు. అది ఎన్నికల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షాలుగా ఉన్న మాల్దీవుల ప్రోగ్రెసివ్ పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ఒక కూటమిగా ఏర్పడి ''భారత్‌ను బయటకు పంపాలి (భారత్ అవుట్)" అనే నినాదమిచ్చాయి. మన దేశం అనుసరించిన కొన్ని విధానాలు, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంతో జనంలో ఉన్న భారత వ్యతిరేక మనోభావాలు కూడా దీనికి దోహదం చేశాయి. మన దేశానికి చెందిన జిఎంఆర్ కంపెనీ మాలెలోని విమానాశ్రయ అభివృద్ధి నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. విదేశీ ప్రయాణీకులతో పాటు మాల్దీవుల పౌరుల మీద అభివృద్ధి పన్ను విధించటంతో అక్కడ వ్యతిరేకత వెల్లడైంది. దాని వెనుక మాజీ అధ్యక్షుడు నషీద్ మద్దతు ఉందని జనం భావించారు. అవినీతి ఆరోపణల కేసులో అరెస్టు కాకుండా తప్పించుకొనేందుకు అతగాడు భారత రాయబార కార్యాలయంలో ఆశ్రయం పొందాడు. అది కూడా జనంలో మనదేశం మీద వ్యతిరేకత పెరిగేందుకు దోహదం చేసింది.

అధ్యక్షుడు ముయిజ్జు అనుసరిస్తున్న విధానాలతో విభేదించిన ప్రతిపక్షం పార్లమెంటులో తనకు ఉన్న మెజారిటీని ఆధారం చేసుకొని అభిశంసన తీర్మానం ద్వారా తొలగించేందుకు కూడా చూసింది. తాజా ఎన్నికల్లో అధికార పక్షం నాలుగింట మూడు వంతులకు పైగా స్థానాలు సాధించటంతో అలాంటి ముప్పు తొలగటమే గాక అధ్యక్షుడికి మరింత పట్టు దొరికింది. జనవరిలో చైనా పర్యటన జరిపిన ముయిజ్జు అనేక ఒప్పందాలు చేసుకున్నాడు. ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను జనం బలపరిచినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. ఇంతవరకు మన దేశ పర్యటనకు రాలేదు. మాల్దీవులకు భారత్ స్నేహ హస్తం చాచేందుకు విముఖత చూపితే చైనాపై మరింతగా ఆధారపడతారని అంతర్జాతీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మాల్దీవులకు పర్యాటకులు వెళ్ల వద్దని అధికారికంగా మన ప్రభుత్వం చెప్పకపోయినా జరిగిన పరిణామాలను చూస్తే నష్టం జరిగిందన్నది స్పష్టం. హనైమధూ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌తో సహా అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాలలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల వరకు మన దేశం పెట్టుబడులు ఉన్నాయి. వాటికి ఎలాంటి ముప్పు రాదు. మాల్దీవు ఎన్నికల్లో చైనా–భారత్‌లతో సంబంధాల గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అంత మాత్రాన వెల్లడైన తీర్పును ఆ ఒక్క అంశానికే ఆపాదించటం, మన దేశానికి వ్యతిరేకంగా పరిగణించాల్సిన అవసరం లేదు. అభివృద్ధి పథకాలకు పెట్టుబడులు కావాలని కోరినపుడు అనేక పశ్చిమ దేశాలు అక్కడ హక్కులకు భంగం కలిగించే పాలకులు వున్నారంటూ నిరాకరించాయి. ఆ సమయంలో చైనా ముందుకు వచ్చింది. హక్కులు, పాలన అనేది ఆయా దేశాల అంతర్గత వ్యవహారాలు, వాటికి పెట్టుబడులను ముడి పెడితే రాజకీయ పరిణామాలు, పర్యవసానాలు ఎలా ఉండేది చెప్పలేము.

# ఒట్టేసి దేవుడితో రాజకీయాలు చేసే మీరా...

**బీజేపీని విమర్శించేది?**

**అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా....**

**నన్ను ఓడించేది?**

**బండి సంజయ్**

"ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు. మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. "ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.

ఈరోజు చొప్పదండి విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం మంద శ్రీరాం ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు.

నరేంద్రమోదీ హామీలివ్వకుండా అధికారంలోకి వచ్చినా ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారు..

ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు. దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు.. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం?

ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణమాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడిమీద ఒట్టేసి రాజకీయం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే... అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి. వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినానే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడు.

అదే విధంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడించాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు.. నేనడుగుతున్న నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్ధులు, వితంతవులు, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద 15 వేల ఆర్థిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామన్నారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం. వడ్లు, మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 5 వందల చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారు?

మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండు. మోదీని విమర్శిస్తున్న ఇక్కడున్న కాంగ్రెస్ నేత(పొన్నంను ఉద్దేశించి) ఆనాడు ఎందుకు కేసీఆర్ పై కొట్లాడలేదు? ప్రజలు ఆనాడు అల్లాడుతుంటే ఈ నేత యాడ పడుకున్నడు? మోదీ చేసిన అభివృద్ధి పనులన్నీ ఆ నాయకుడికి కన్పించడం లేదు. మోదీ బాత్రూంలు కడితే ఓట్లేస్తరా? అని చులకన ఆ నేతను అడుగుతున్నా... 57 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బాత్రూంలు కూడా కట్టియ్యకుండా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే... మోదీగారు అందరికీ బాత్రూంలు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహా నాయకుడు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు. ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది.


## చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన మర్డర్లు చేసి తిరుగుతున్నారు

## మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు

కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతో పాటు భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కమాన్ పూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయమైందని ఆరోపించారు. ఆ డబ్బులతో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ఓడేడ్ బ్రిడ్జి గాలికి కూలిపోయిందని ఓడేడు బ్రిడ్జి నిర్మాణం పైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్ లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమని హెచ్చరించారు.

చట్టం ఎవరికి చుట్టం కాదని వ్యవస్థలు,వ్యవస్థలుగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## బద్వేలు అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి కూటమి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య నామినేషన్ దాఖలు




బద్వేలు అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి కూటమి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య ( బిజెపి ) బుధవారం నామినేషన్ దాఖలు చేశారు ఆయన బద్వేలు ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణకు నామినేషన్ పత్రాలు అందజేశారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంతు మైనార్టీ నాయకుడు ఉన్నారు

## సింగరేణి కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు మానుకోవాలి

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరిట సింగరేణి కార్మికులను యాజమాన్యం వేధిస్తుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి క్వాటర్లు కోల్పోతున్న సింగరేణి కార్మికుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరిట గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న సింగరేణి కార్మికులకు సంబంధించిన క్వార్టర్లను యాజమాన్యం కూల్చివేయడం సరికాదని అన్నారు. కార్మికులకు ఎలాంటి సదుపాయాలు లేని క్వార్టర్లను కేటాయిస్తున్నారని, వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించకుంటే సింగరేణి కార్మికుల పక్షాన తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## గన్ మిస్ ఫైర్ సీఆర్పీఎఫ్ అధికారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పూసుకుప్ప గ్రామంలోనీ సిఆర్పిఎఫ్ క్యాంపులో మిస్ ఫైర్ జరిగి అధికారి మృతి చెందారు. పూసుకుప్ప సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శేషగిరి కి మిస్ ఫైర్ జరిగి చాతిలోకి బుల్లెట్ వెళ్లడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికి ఆయన మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనతో సహచరుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సంక్షేమ పథకాలు పాలన సాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలి

మన గుర్తు ఫ్యాన్...

ఎమ్మిగనూరు ఏప్రిల్ 24 పట్టణంలో 15వ వార్డు లో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేణుక ఆదేశాల మేరకు కొండాపూర్ ఇసాక్ గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి గడిచిన ఈ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బుట్ట రేణుకమ్మ గారికి, ఎంపీ అభ్యర్థి అయిన బి వై రామయ్య కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ ×కౌన్సిలర్ కొండపురి ఇసాక్ 15 వ వార్డ్ యూత్ నాయకులు వార్డ్ ఇన్చార్జులు మరియు బూత్ కన్వీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

# రేడియో ఆవిష్కర్త మార్కొనీ

గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 – 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్ తో కలసి వైర్‌లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్‌లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనమైన విజయాన్ని సాధించాడు. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి.

మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు. లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు. 18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు. 1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు.

ఒకరోజు అర్థరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మద్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే.

వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మద్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మద్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా ఆూూ సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు.

మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీశ్మీుఃఃఃఝర్‌అఅస్త్ర ర్ఘ్‌అశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

# సకల కళానిధి టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు.

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి. నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది.

పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది. పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి.

ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది.

సూర్యకుమారిఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది.

1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది.

రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# అసహనం... అనుమానం

విజయవాడ, ఏప్రిల్ 24 తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూటమి ఏర్పడాలని ఎంతగానో అభిలషించారు. ఆయన ఎన్నికలకు ముందు నుంచి బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఒకరకంగా పెద్ద యుద్ధమే చేశారనుకోవాలి. నిజంగా చెప్పాలంటే 2019 ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే మోదీ సర్కార్ కు మద్దతు ప్రకటించారు. తనకు, మోదీకి వ్యక్తిగత విభేదాలు లేవని, కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాను బీజేపీని నాడు విభేదించానని చెప్పుకొచ్చారు. మరోవైపు జనసేనతో సయోధ్యతో వెళు తూనే మూడు పార్టీలూ కలిస్తే తమకు ఎదురు ఉండదని భావించారు. అందుకు ఆయన వేసుకున్న ప్లాన్ ఫలించింది. జనసేనాని సహకారంతో కావచ్చు..

బీజేపీ సొంత అవసరాల కోసం చంద్రబాబు తో జత కట్టి ఉండవచ్చుక. కానీ చంద్రబాబు ఆశించిన స్థాయిలో మిత్రపక్షమైన బీజేపీ ఎన్నికలలో సహకరించడం లేదని ఆయన కొంత అసహనంగా ఉన్నారని చెబుతున్నారు. బీజేపీతో పొత్తుకు చంద్రబాబు ప్రయత్నించారంటే 2014 కాంబినేషన్ కోసం కానే కాదు. అప్పటి మోదీ చరిష్మాకు, నేడు బీజేపీ పట్ల ఏపీ ప్రజల్లో ఉన్న అభిప్రాయం చూస్తే ఆ పార్టీతో పొత్తుతో కొన్ని ఓట్లను కోల్పోవాల్సి ఉంటుంది. ప్రధానంగా ముస్లిం మైనారిటీ ఓట్లు మాత్రమే కాకుండా ఎస్సీ ఓటర్ల నుంచి కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు తెలియనిది కాదు. బీజేపీకి ఏపీలో నోటా కంటే తక్కువ ఓట్ల శాతం కూడా ఉందని తెలుసు. కానీ కమలం పార్టీతో కాలు దువ్వడం కంటే స్నేహంగా ఉండటానికి ప్రధాన కారణం ఎలక్షనీరంగ్ కోసమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గత ఎన్నికల్లో కనీసం పార్టీకి విరాళం ఇచ్చేందుకు కూడా పారిశ్రామికవేత్తలు భయపడ్డారంటే దానికి కేంద్రంలో ఉన్న బీజేపీని చూసేనని అందరికీ తెలిసిందే. అప్పటికీ కొందరు గుప్తంగా విరాళాలిచ్చినా డబ్బులు ఖర్చు చేయడానికి కూడా టీడీపీ నాటి ఎన్నికలలో అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఈసారి అలాంటి పరిస్థితి తమకు ఉండకూడదన్నది ఒకటి కాగా, రెండోది ఆర్థికంగా బలవంతుడైన జగన్ ను నిలువరించడానికి కేంద్ర సాయం అవసరమని అభిప్రాయపడటమే. జగన్ పార్టీని డబ్బులు పంచకుండా చేయగలిగితే ఈ ఎన్నికల్లో యాభై శాతం తాము గెలిచినట్లేనని భావించి బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆపార్టీ నేతలు కూడా ఆఫ్ ది రికార్డుగా దానికి అంగీకరిస్తారు. అటు జగన్ ను నిలువరించడంతో పాటు తమకు ఎలక్షనీరింగ్ లో సాయంగా ఉంటారనే కష్టపడి కమలంతో దోస్తీ కట్టారన్నది అందరికీ తెలిసిన విషయమే. కానీ పొత్తులో పది అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంటు స్థానాలను తీసుకున్న బీజేపీ ఎలక్షనీరింగ్ విషయంలో మాత్రం కూటమికి ఉపయోగపడేలా చర్యలు తీ?తీసుకోకపోవడంపై కొంత అసంతృప్తి నెలకొంది. ఒకేంద్ర ఎన్నికల కమిషన్ కు తాము ఫిర్యాదు చేసినా చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని కానీ, డీజీపీగా రాజేంద్రనాథ్ రెడ్డిని పక్కనపెట్టకపోవడాన్ని చంద్రబాబు ఒకింత అసహనంతో ఉన్నారట. తాము ఫిర్యాదుచేసినా ఎన్నికల కమిషన్ పట్టించుకోవడం లేదని, ఈ విషయంలో బీజేపీ నుంచి సహకారం కూడా తమకు అందడం లేదని ఆయన ముఖ్యనేతల వద్ద వ్యాఖ్యానించారట. దీంతో పాటు మోదీ మొదటి సభలో జగన్ ను నేరుగా విమర్శించకపోవడం, ఎన్నికలకు ఇంకా కేవలం ఇరవై రోజులే ఉన్నా మోదీ, అమిత్ షా వంటి నేతలు రాష్ట్రానికి వచ్చి ప్రచారం చేయకపోవడంపై కూడా ఒకింత అసహానికి చంద్రబాబు గురవుతున్నారని చెబుతున్నారు. తాము ఎన్ని సార్లు రాష్ట్రానికి రావాలని మోదీకి, అమిత్ షాకు ఆహ్వానం పంపినా ఇంతవరకూ డేట్స్ ఖరారు చేయకపోవడాన్ని కూడా ఆయన తప్పుపడుతున్నారట. కానీ పొత్తు కుదిరింది. ఇక ముందుకు వెళ్లాల్సిందే. కమలంతో పొత్తుతో ఏదో ఊహించుకుంటే..జరుగుతున్నది మాత్రం? జగన్ పార్టీకి లోపాయికారీగా సహకరిస్తుందన్న అనుమానాలు మాత్రం టీడీపీ నేతల్లో ఉన్నాయి.

## కోనాయిపల్లి ఆలయంలో
## బీఆర్ఎస్ అభ్యర్ది వెంకట్రామి రెడ్డి పూజలు

మెదక్ కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం సాధిస్తానని మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం నాడు అయన కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. వెంక్రటామిరెడ్డి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తానని వెంకటేశ్వరస్వామిపై ప్రమాణం చేసి చెబుతున్నా. పేద విద్యార్థులకు చదువుకు ట్రస్టు ద్వారా సహకారం అందిస్తా. ఫంక్షన్ హాల్ ద్వారా ఒక్క రూపాయికే శుభకార్యాలకు ఇవ్వడం జరిగుతుంది. నేను ఎప్పుడూ సేవకున్నేనని అన్నారు.

# తిరుమలలో కొత్త ట్యాక్స్...

తిరుపతి, ఏప్రిల్ 24 తిరుమల శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి నిత్యం లక్షలాది మంది భక్తులు వెంకన్న సన్నిధికి వస్తుంటారు. వివిధ రవాణా మార్గాల ద్వారా తిరుపతికి చేరుకున్న భక్తులు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు ట్యాక్సీలను ఆశ్రయిస్తుంటారు. తిరుమల, తిరుపతి లో ట్యాక్సీలు తిరగాలంటే చెలానాలు కట్టక తప్పదని వాహన యజమానులు, డ్రైవర్లు అంటున్నారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఓ పోలీస్ ట్యాక్సీ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కట్టాల్సిన డబ్బులు పెంచుతానని చెబుతున్న వీడియో స్థానికంగా వైరల్ అవుతోంది. తిరుమలకు వచ్చే భక్తులు తమకు తోచిన విధంగా బడ్జెట్ ప్లాన్ చేసుకుని యాత్ర కొనసాగిస్తారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ దిగడం మొదలు ఖర్చు మొదలవుతుంది. కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు అలిపిరి లేదా శ్రీవారి మెట్టు చేరుకోవాలంటే ఆటో, ట్యాక్సీలు అధికంగా వసూలు చేస్తున్నారని భక్తులు చెబుతున్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి కి షేర్ ఆటోలు ఉంటాయి. రూ.20 ఒక్కరికి చెల్లించి ప్రయాణం చేయవచ్చు. సింగల్ ఆటో తీసుకుంటే రూ.100 చెల్లించవచ్చు కాని ఆటో వాళ్లు అంతకు మించి వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఇక శ్రీవారి మెట్టు కు అయితే టీటీడీ ఉచిత ఒస్సులు ఉన్నాయి. ఇవి కాకుండా బస్టాండ్ నుంచి శ్రీనివాసమంగాపురం వరకు బస్సులు అక్కడి నుంచి రూ.30 చెల్లించి ఆటో ద్వారా శ్రీవారి మెట్టు కు వెళ్లొచ్చు. కానీ తిరుపతి నుంచి రూ.300 పైగా వాహనదారులు వసూలు చేస్తున్నారు. తాము సైతం అధికారులకు కమిషన్ చెల్లించుకోవాల్సి ఉందని, అందుకే ఎక్కువ మొత్తం తీసుకుంటున్న పరిస్థితి నెలకొంది. తిరుమల తిరుపతి మధ్య రెగ్యూలర్ గా ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. భక్తులు ఆర్టీసీ బస్సుల కంటే ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం చేయవచ్చు, తిరుమలలో తాము వెళ్ళే ప్రాంతానికి నేరుగా చేరుకోవచ్చని ఆలోచనతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రైవేటు ట్యాక్సీ నడిపేవారు వెంకన్న దర్శనానికి వచ్చే వారి వద్ద నుంచి ఇష్టానుసారం వసూలు చేస్తున్నారని కొందరు వాపోయారు. ఒక భక్తుడికి రూ.200 పైగా వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇక రద్దీ ఎక్కువగా ఉంటే మాత్రం ఆ ధర ఎంత పెంచినా ఆశ్చర్యం లేదు. తిరుమలకు వచ్చే యాత్రికుల తిరుమలలోని స్థానిక ప్రదేశాలను సందర్శించడానికి ఆసక్తి చూపిస్తారు. ఇదే అదునుగా చేసుకుని ట్యాక్సీవాలాలు, ఆటోవాలాలు సామార్థ్యాన్ని మించి ఎక్కించుకుని వెళ్తుంటారు. ఆయా మార్గాలలో ఉండే కొందరు సెక్యూరిటీ సిబ్బందికి ఎంతో కొంత నగదు ఇచ్చి వెళ్ళిపోతుంటారు. ఆ ప్రాంతాలకు ఆర్టీసీ అప్ అండ్ డౌన్ టికెట్ సౌకర్యం కల్పిస్తున్న విషయం భక్తులకు తెలియనీయకుండా ప్రైవేట్ ట్యాక్సీల వారు ప్యాకేజీలు పేరుతో సామాన్యుల నుంచి పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారు. తిరుమల, తిరుపతి మధ్య సుమారు 1000 పైగా ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. ట్యాక్సీ స్టాండ్ల నుంచి పోలీసులు కమిషన్లు తీసుకుంటారని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. పోలీసులకు కమిషన్లకు పాటు వారు అడిగినప్పుడు పికప్ లు డ్రాప్ లు చేయకపోతే వారికి చెలానాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పిన పనులు చేయకుండా తిరిగి ప్రశ్నిస్తే ఏ తప్పు లేకపోయిన ఏదో ఒక కారణంతో చలానాలు వేస్తున్నారని ఆరోపణలున్నాయి. లేకపోతే రెండు ఘాట్ రోడ్డుల్లో నిర్ణయించిన సమయం కంటే త్వరగా వచ్చారని ఘాట్ రోడ్డులో వాహనాలను అనుమతించరని చెబుతున్నారు. వేసవిలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న తరుణంలో అయిన టీటీడీ, పోలీసులు తిరుమల – తిరుపతి, స్థానికాలయాలు, తిరుపతిలో సైతం ధరలను నియంత్రించి వాటిని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ట్యాక్సీవాలాలు కోరుతున్నారు. నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేసే అవకాశం కల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏప్రిల్ 25 నుంచి రీవెరిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 24 తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫస్ట్ ఇయర్ లో 60.01 మంది ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాలలో ఈసారి కూడా బాలికలు పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి అగ్రస్థానంలో నిలవగా, సెకండియర్ ఫలితాల్లో ములుగు జిల్లా విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందకూడదని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. మే 24వ తేదీ నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

# భార్య, భర్తల మధ్య పంచాయితీ...

## జగన్ ఎంట్రీతో ఫుల్ స్టాప్

శ్రీకాకుళం, ఏప్రిల్ 24 శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్కు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన భార్య దువ్వాడ వాణి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని సంచలన ప్రకటన చేశారు. దీంతో ఆయనకు ఇంటి పోరు తప్పేలా లేదనే ప్రచారం సాగింది. తాజాగా వైసీపీ అధిష్టానం సూచనతో ఆమె పోటీ నుంచి తప్పుకొన్నారని సమాచారం. ఈ నెల 22వ తేదీనే నామినేషన్ వేయాల్సి ఉండగా.. దువ్వాడ వాణి వెనక్కు తగ్గారు. ఇంటిపోరుపై దృష్టి పెట్టిన అధిష్టానం రంగంలోకి దిగి దువ్వాడ వాణితో మంతనాలు జరిపి బుజ్జగించినట్లు సమాచారం.కాగా, దువ్వాడ వాణిని గతేడాది మేలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా వైసీపీ అధిష్టానం నియమించింది. అయితే, ఎన్నికలు సమీపిస్తోన్న వేళ సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నియోజకవర్గ ఇంఛార్జీలను మార్చారు. ఈ క్రమంలో దువ్వాడ వాణిని మార్చి దువ్వాడ శ్రీనివాస్ కు టికెట్ కేటాయించారు. ఈ క్రమంలో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దువ్వాడ శ్రీనివాస్ కు పోటీగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని అనుచరులతో చెప్పడంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ నెలకొంది. ఈ క్రమంలో అధిష్టానం కలుగజేసుకుని దువ్వాడ వాణికి నచ్చచెప్పింది. దీంతో ఆమె బరిలో నుంచి తప్పుకున్నారని వైసీపీ వర్గాల సమాచారం. తాజా పరిణామాలతో టెక్కలి వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.అయితే, తనపై దువ్వాడ వాణి పోటీ చేస్తారనే ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. 'దువ్వాడ వాణి నా భార్య.. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నామినేషన్ వేసే, పోటీ చేసే అధికారం, హక్కు ఉంది. కాదని చెప్పే అర్హత ఎవరికీ లేదు. ఏం చేస్తాం. కలియుగ ప్రభావం. సొంత అన్నదమ్ములు, కుటుంబం తిరగబడవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. అయితే, ఆమె నామినేషన్ వేయరనే నేను అనుకుంటున్నాను.' అని దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాను రాత్రికి రాత్రే రెడీమేడ్ గా తయారైన నాయకుడిని కాదని.. తనది పాతికేళ్ల రాజకీయ జీవితం అని స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గాన్ని వైసీపీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని.. టీడీపీ నాయకులు ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ఇంటింటికీ సంక్షేమం అందించడం సహా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఈసారి టెక్కలి 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె టెక్కలి నుంచి జెడ్పీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ హయాంలోనూ టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. 2004లో కాంగ్రెస్ తరఫున హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. ఆమె భర్త దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసిన ప్రతి ఎన్నికల ప్రచారంలోనూ కీలకపాత్ర పోషించారు. వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు కూడా 1985, 1994, 1996 ఎన్నికల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.

# చిత్తూరులో సై అంటే సై

తిరుపతి, ఏప్రిల్ 24 చిత్తూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. కూటమికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులంతా ఒకవైపు, ప్రజాసేవే పరమావధిగా భావించిన మరో నేత ఒకవైపు పోటీ చేస్తుండడంతో ఇక్కడ పరిస్థితి రంజుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లాలోనే కాకుండా పక్క జిల్లాల నేతలకు సైతం చిత్తూరు రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా తయారయ్యాయి.చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఎం.సీ.విజయానంద రెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా గురజాల జగన్మోహన్ పోటీ చేస్తున్నారు. అయితే కూటమి అభ్యర్థికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మరో మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ, విజయ సహకార డైరీ చైర్మన్ దొరబాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గీర్వాణి, ఆమె భర్త చంద్ర ప్రకాష్, చిత్తూరు మాజీ మేయర్ కటారి హేమలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలాజీ, చిత్తూరు మాజీ ఎంపీ ఆది కేశవులు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ తదితర హేమాహేమీలంతా తీవ్రంగా కృషి చేస్తున్నారు. వీరంతా ఒక ప్రణాళిక ప్రకారం ఇంటింటి ప్రచారాన్ని చేపడుతూ చిత్తూరు నియోజకవర్గం అంతా కలియ తిరుగుతున్నారు.వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంసీ విజయానంద రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అయితే స్థానిక వైసీపీ నాయకులతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తల బలం ఉండడంతో వారందరితో కలిసి ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా చిత్తూరులో వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డినే టార్గెట్ చేస్తూ ఇంతమంది నాయకులు ఒకటయ్యారా అనే అంశం స్థానికంగా సున్నిత సమస్యగా తయారైంది. ఇదే వైసీపీ అభ్యర్థికి సానుభూతిని కూడా పెంచే పరిస్థితులు కనిపిస్తున్నాయనే విశ్లేషణ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తం అవుతుంది.చిత్తూరు నియోజకవర్గంలో ఇద్దరు బలమైన అభ్యర్థులు తల పడుతుండడంతో సోషల్ మీడియా వేదికగా వారి గెలుపోటములపై చర్చ జరుగుతోంది. ఇరు పార్టీలకు చెందిన సానుభూతిపరులు, అభిమానులు ఆ సోషల్ మీడియాలో బీపీ పెంచుకునే స్థాయిలో విమర్శలు చేసుకోవడం ఆసక్తికరంగా మారింది. కూటమి అభ్యర్థి ఆరవ తరగతి పాసైనట్లు తానే ఎన్నికల అఫిడవిట్ లో అంగీకరించినందున, ఆ విషయం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే దీనిపై ఆ పార్టీ సానుభూతిపరులు వైసీపీ నాయకులపై ప్రతి విమర్శలు చేస్తూ వైరల్ చేసుకుంటున్నారు. తాము గెలిస్తే అది చేస్తాం ఇది చేస్తామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు కూడా చేపడుతున్నారు. అంతటితో ఆగకుండా గెలుపు ఓటములపై కూడా బెట్టింగులు కట్టుకుంటున్నారు. మొత్తానికి పోలింగ్ దగ్గర పడే సమయానికి చిత్తూరు రాజకీయం మరెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# నాలుగు స్థానాల్లో కుంపట్లు... చల్లారేదెలా...

విజయవాడ, ఏప్రిల్ 24 కూటమిలో ట్రబుల్స్ కొనసాగుతున్నాయి. నాలుగు స్థానాల్లో గొడవలు ఇంకా చల్లారలేదు. మరోవైపు కూటమి పార్టీలను రెబల్స్ గుబుల్ వెంటాడుతోంది. కావలిలో టీడీపీ రెబల్, గన్నవరంలో బీజేపీ రెబల్.. ఆయా పార్టీల గుండెల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. ఇక బీజేపీలో కూడా అనపర్తి టపాసులు పేలుతున్నాయి. టీడీపీ నుంచి నేతను దిగుమతి చేసుకుని అభ్యర్థిగా నిలబెడితే? కేడర్ ఆత్మస్థైర్యం దెబ్బతినదా అని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఇక చిత్తూరులో శ్రీనాథ్ రెడ్డి దంపతులు వైసీపీలోకి వెళ్లనుండడం.. టీడీపీని దెబ్బ తీస్తుందంటున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో ఇంకా చిచ్చు రగులుతూనే ఉంది. అటు రెబల్స్ బెడదతో పాటు ఇటు సీట్ల పంచాయితీ ఇంకా కాక రేపుతూనే ఉంది. ఇక నెల్లూరు జిల్లా కావలిలో రెబల్ అభ్యర్థి, టీడీపీ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ తనకు టికెట్ ఇస్తానని చెప్పి చివరి నిమిషంలో మోసం చేసిందని మండిపడ్డారు టీడీపీ రెబల్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్. కావలి నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఉందన్నారు. అందుకే భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశానన్నారు పసుపులేటి.మరోవైపు ఏపీ బీజేపీలో అనపర్తి చిచ్చు రాజుకుంది. టీడీపీ నేత నల్లమిల్లిని చేర్చుకోవాలనే నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ నేత బీజేపీ తరపున పోటీచేస్తే, కేడర్ ఆత్మస్థైర్యం కోల్పోతారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు చెప్పారని నల్లమిల్లికి బీజేపీ టికెట్ ఇస్తే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతామంటూ పోస్టులు పెడుతున్నారు కాషాయ నేతలు. ఈ అంశంలో ఏపీ బీజేపీ నాయకత్వాన్ని కూడా ఐవైఆర్ కృష్ణారావు, లక్ష్మీపతి రాజా ప్రశ్నించారు. ఇలాగైతే రాష్ట్రంలో బీజేపీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని లక్ష్మీపతిరాజా అంటే, ఏపీ బీజేపీ దశ దిశ లేకుండా సాగుతోందన్నారు ఐవైఆర్..ఇక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి అమర్ నాథ్ సోదరుడు శ్రీనాథ్ రెడ్డి, అనీషా రెడ్డి..ఈ నెల 25న సీఎం జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకోనున్నారు. 2019 ఎన్నికల్లో పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డిపై టీడీపీ అభ్యర్థిగా పోటీచేశారు అనీషారెడ్డి. మదనపల్లిలో శ్రీనాథ్‌రెడ్డి దంపతులతో పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి సమావేశమయ్యారు.

శ్రీనాథ్‌రెడ్డి దంపతుల రాకతో పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లో టీడీపీపై ప్రతికూల ప్రభావం పడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఇక టీడీపీ పోటీ చేస్తున్న గన్నవరంలో బీజేపీ రెబల్ అభ్యర్థిగా కొర్రపోలు శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్డీఏ కూటమి అని చెప్పి బీజేపీ నేతలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకనే తాను గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. టీడీపీ నేతలు పొత్తు ధర్మాన్ని పాటించట్లేదని, బీజేపీ నేతలను కలుపుకుని వెళ్లట్లేదని కొర్రపోలు ఆరోపించారు.మరోవైపు పెదకూరపాడు నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాల దహన కార్యక్రమం యథేచ్ఛగా జరుగుతోంది. బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఆదివారం రాత్రి రెండు గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. అక్కడే ఉన్న ఓ కానిస్టేబుల్ సమాచారం ఇవ్వడంతో స్థానికులు? మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అంతకుముందు క్రోసూరులోని టీడీపీ కార్యాలయానికి ఆగంతకులు నిప్పు పెట్టారు. అంతకంటే ముందు ధరణికోటలోని వైసీపీ ఆఫీసును దగ్ధం చేశారు దుండగులు..

# వాకర్స్ తో వినోద్ కుమార్ ప్రచారం

సిరిసిల్ల వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో బిఅర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ మార్నింగ్ వాక్ చేసారు. ఈ మార్నింగ్ వాక్ లో చల్మెడ లక్ష్మీ నరసింహ రావు, సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకి ఓటు వేయాలని, కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల అవలంబిస్తున్న తీరు పై వాకర్స్ తో వినోద్ కుమార్ వివరించారు. బీజేపీ హిందుత్వం అనే పేరు తో రాజకీయం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెర వేర్చలేదు, రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు.

# రంగంలోకి ఎలక్షన్ సిబ్బంది...

గుంటూరు, ఏప్రిల్ 24, లోక్‌సభ ఎన్నికల వేళ.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా బలగాలను మోహరిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే విడతలవారీగా భద్రతా సిబ్బందిని ఏపీ, తెలంగాణకు పంపిస్తోంది. తెలంగాణలో భారీగా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ దళాలను మోహరించారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న దాదాపు 60వేల మంది పోలీసులకు తోడు 150-160 కంపెనీల కేంద్ర బలగాలు విధుల్లో పాల్గొననున్నాయి. అస్సాం రైఫిల్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ బలగాలతో బందోబస్తు పెడుతున్నారు.ఒక్కో కంపెనీలో 70 నుంచి 80 మంది సిబ్బంది ఉంటారు. కేంద్రం నుంచి దాదాపు 60 కంపెనీల బలగాలు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బందిని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ యూనిట్లకు పంపించారు. యూనిట్ల వారీగా ఏర్పాటు చేసిన అంతర్గత చెక్‌పోస్టులతో పాటు సరిహద్దు చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు కొనసాగుతున్నాయి. మరో 100 కంపెనీల బలగాలను పంపించాలని కేంద్రానికి అధికారులు లేఖ రాశారు. రెండు, మూడో విడత ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత మే నెల మొదటివారంలో మరిన్ని బలగాలు తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బలగాలను ఎక్కువగా మోహరించే అవకాశముంది. గతంతో పోల్చితే రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం పెద్దగా లేకపోయినా.. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కొనసాగుతోన్న ఉద్రిక్త పరిస్థితులతో నిఘా పెంచారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లో గ్రేహౌండ్స్ కూంబింగ్ కొనసాగుతోంది. మే నెల మొదటి వారంలో వచ్చే కేంద్ర బలగాల్లో ఎక్కువ మందిని సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరించనున్నారు.ఏపీలో ఎన్నికల బందోబస్తుకు పటిష్ఠమైన బందోబస్తు పెడుతున్నారు. అసెంబ్లీతో, ఎంపీ ఎన్నికలు జరుగుతుండటంతో టైట్ సెక్యూరిటీ పెడుతున్నారు. లక్షా 14 వేల మంది సివిల్ పోలీసులతో పాటు.. 58 కంపెనీల పారామిలటరీ బలగాలు, 465 కంపెనీల సాయుధ బలగాలు అవసరమని ఏపీ ఎన్నికల అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే వందకుపైగా కంపెనీల బలగాలు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మరో వారం రోజుల్లో పూర్తిస్థాయి భద్రతా సిబ్బందిని గ్రౌండ్‌లోకి దించే అవకాశం ఉంది.

# ప్రొద్దుటూరులో గురువు వర్సెస్ శిష్యులు

కడప, ఏప్రిల్ 24, వారిద్దరూ గురు శిష్యులు.. ఒకరు పాతికేళ్లు ఎమ్మెల్యేగా పనిచేస్తే.. మరొకరు గత పదేళ్లుగా ఎదురులేని నేతగా వెలుగొందుతున్నారు. అర్థ, అంగబలాల్లో ఒకరికొకరు తీసిపోని ఆ ఇద్దరు ఇప్పుడు ఢీ అంటే ఢీ అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా.. అధికార వైసీపీ అడ్డా కడప జిల్లాలో రాజకీయం మంచి కాకమీద కనిపిస్తోంది. గత రెండు ఎన్నికల్లో జిల్లాలో వైసీపీదే ఆధిపత్యం. ఐతే ఈసారి వైసీపీ స్పీడ్‌కు బ్రేకులు వేయాలనుకుంటోంది టీడీపీ. ముఖ్యంగా పసుపుదళానికి గట్టి పట్టున్న ప్రొద్దుటూరుపై భారీ ఆశలు పెట్టుకుంటోంది. గత రెండుసార్లు తిరుగులేని విజయం సాధించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి చెక్ చెప్పేలా.. ఆయన రాజకీయ గురువు నంద్యాల వరదరాజులరెడ్డిని బరిలోకి దింపింది టీడీపీ. వరుస విజయాలతో జోరుమీదున్న ఎమ్మెల్యే రాచమల్లును 80 ఏళ్ల వరదరాజులురెడ్డి ఎలా ఎదుర్కొంటారనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. గత ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని చెబుతున్న ఎమ్మెల్యేకు పార్టీలో అంతర్గత సమస్యలే సవాల్ విసురుతున్నాయి. పార్టీలో చాలా మంది ద్వితీయశ్రేణి నేతలతో ఎమ్మెల్యేకు భేదాభిప్రాయాలు ఉండటం వల్ల పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. కానీ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనన్ని కార్యక్రమాలు చేశానని చెబుతున్న ఎమ్మెల్యే మరోసారి వైసీపీ జెండా ఎగరేస్తాననే ధీమాగా ఉన్నారు.వచ్చే ఎన్నికల్లో తన విజయంపై ఎమ్మెల్యే ధీమాగా ఉన్నా.. అసమ్మతి, గ్రూపు రాజకీయం ఎలాంటి ప్రభావం చూపుతాయోననే టెన్షన్ వైసీపీలో కనిపిస్తోంది. ఇదేసమయంలో ప్రతిపక్ష టీడీపీలో కూడా మూడు వర్గాలు.. ఆరు గ్రూపులు ఉండటంతో ప్రొద్దుటూరులో విజయం నల్లేరుపై నడకేనని భావిస్తోంది వైసీపీ. వాస్తవానికి టీడీపీ అభ్యర్థిగా వరదరాజులురెడ్డిని ప్రకటించడంతోనే నేతలకు షాక్ ఇచ్చింది టీడీపీ అధిష్టానం.ఎమ్మెల్యే రాచమల్లు స్పీడ్‌కు బ్రేక్‌లు వేయాలంటే సీనియర్ నేత వరదరాజులురెడ్డి వంటి అనుభవశీలి ఉండాలని భావించారు టీడీపీ అధినేత చంద్రబాబు. ఐతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండిపోయారు వరదరాజులురెడ్డి. గత ఐదేళ్లుగా నియోజకవర్గ కార్యక్రమాలను ముందుండి నడిపించారు డాక్టర్ ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి. ఎమ్మెల్యేకు దీటుగా వ్యవహరించి పార్టీలో నూతన జవసత్వాలు నింపారు. ఈఎన్నికల్లో ఆయనకే టికెట్ అన్న ప్రచారం జరిగింది. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేశ్ సైతం ప్రవీణ్‌కే టికెట్ అన్న సంకేతాలు పంపారు. కానీ, ఏమైందో ఏమో కానీ, అధినేత చంద్రబాబు? ఎవరూ ఊహించని విధంగా వరదరాజులురెడ్డికి టికెట్ ఇచ్చి అందరికీ షాక్ ఇచ్చారు.ఉమ్మడి కడప జిల్లాలో మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డికి సమకాలీనుడిగా చెప్పే నంద్యాల వరదరాజులురెడ్డి తొలిసారిగా 1985లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలుత టీడీపీ నుంచి శాసనసభలో అడుగుపెట్టిన వరదరాజులురెడ్డి 1989 ఎన్నికల నాటికి కాంగ్రెస్ గూటికి చేరారు. రాష్ట్ర విభజన జరిగేంతవరకు కాంగ్రెస్‌లోనే ఉన్నారు. 1985 నుంచి 2004 వరకు వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వరదరాజులురెడ్డి 2009 ఎన్నికల్లో తొలిసారి ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మల్లెల లింగారెడ్డి గెలిచారు.ఇక 2014లో టీడీపీ తరఫున పోటీ చేసిన వరదరాజులురెడ్డి.. సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లు చేతిలో రెండోసారి ఓడిపోయారు. గత ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఇవ్వకపోవడంతో కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. కానీ, ఈ మధ్యే పార్టీలో తిరిగి యాక్టివ్ అయ్యారు వరదరాజులురెడ్డి. ఆయన వయసు రీత్యా ఈసారి పోటీ చేసేది లేదనే ప్రచారం కూడా విస్తృతంగా జరిగింది. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ టికెట్ దక్కించుకుని తన రాజకీయ చాణక్యం ఎలా ఉంటుందో చూపించారు వరదరాజులురెడ్డి. ఈ సారి ప్రొద్దుటూరులో కచ్చితంగా గెలుస్తానని ధీమా ప్రదర్శిస్తున్నారు వరదరాజులురెడ్డి.సుమారు రెండు లక్షల ఓటర్లు ఉన్న ప్రొద్దుటూరులో మున్సిపాలిటీలోనే లక్షా 60 వేల ఓట్లు ఉన్నాయి.

పట్టణ ఓటర్ల తీర్పే ఎన్నికల్లో కీలకంగా చెబుతున్నారు. గత రెండు ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన ఓటర్లు.. ఈ సారి ఎవరికి జైకొడతారనేది ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లును వ్యతిరేకిస్తూ కొందరు కౌన్సిలర్లు పార్టీని వీడటం వల్ల ఎలాంటి ప్రభావం ఉంటుందనే లెక్కలు వేసుకుంటోంది వైసీపీ.ఇదే సమయంలో టీడీపీలో పరిస్థితులు కూడా సానుకూలంగా లేకపోవడంతో ఇద్దరు అభ్యర్థులు సొంత పార్టీలోనే ఎదురీదే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ఇదే చివరి చాన్స్ అనే ప్రచారం చేస్తూ సానుభూతి ఓట్లు పొందేలా స్కెచ్ వేస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధి, సంక్షేమాన్నే నమ్ముకున్నారు. ఈ పరిస్థితుల్లో ఓటర్లు ఎవరిని ఆదరిస్తారన్నదే వేచిచూడాలి.

# ఎవడి డప్పు వాడే కొట్టుకుంటే

గబ్బర్ సింగ్ సినిమాలో ఓ పాటకు ముందు ఎవడి డప్పు వాడు కొట్టండి అని హీరో అన్నట్టు నేడు వస్తున్న కొన్ని సర్వే సంస్థల తీరు అలాగే ఉంది. ఎగ్జిట్ పోల్ సర్వేలంటూ ఈ మధ్య పుట్టగొడుగుల్లా కొన్ని సంస్థలు పుట్టుకొస్తున్నాయి. లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు చెప్పడంలో ఘనాపాటీలు ఈ ఫేక్ సర్వే రాయుళ్లు. సాధారణంగా ఎన్నికల సమయంలో ఏ పార్టీ గెలవబోతోందనే ఉత్సాహం ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఆ ఉత్సాహాన్ని కొన్ని సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ఓ సర్వే సంస్థ ఫలానా పార్టీకి ఇంత మెజారిటీ వస్తుంది అని చెబుతుంది. మరో సర్వే సంస్థ వేరే పార్టీకి ఈసారి అధికారం తథ్యం అంటుంది. ఇప్పుడు ఇదే ట్రెండ్ దేశమంతటా నడుస్తోంది. సరిగ్గా జనం నాడి పట్టుకుని చేసే సర్వే సంస్థలు వేళ్ల మీద లెక్కపెట్టేవిగా ఉంటే, ఫేక్ సర్వే రిపోర్టులు ఇచ్చే సంస్థలు కోకొల్లలుగా ఉంటున్నాయి. ఏ సర్వే ఎలాంటిది ఎవరికి ఫేవర్ అన్నది కూడా కాస్త రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి ఇట్టే అర్థం అయిపోతుంది.గత రెండు ఎన్నికల నుంచి మార్కెట్‌లో సదరు సర్వేశ్వరులు దిగిపోయారు. రాజకీయ వ్యాపారానికి మించి సరిసాటి ఏదీ లేదని భావించి ఎక్కడ ఎన్నికలు జరిగినా వచ్చి వాలిపోతున్నారు. వారు చేస్తున్న విధానం ఏమిటి? తీసుకుంటున్న శాంపిల్స్ ఏమిటి? అన్నది కూడా తెలియడం లేదు. కేవలం కాకి లెక్కలు చెబుతూ చిలక జోస్యం చెబుతూ ఏ రాజకీయ పార్టీ గూటికాడ ఆ పాట పాడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఫలితంగా సర్వేలను నమ్ముతున్న రాజకీయ పార్టీలు బొక్క బోర్లా పడుతున్నాయి. కొన్ని పార్టీలు అయితే విపరీతంగా నమ్మేసి అధికారం నుంచి కూడా దిగిపోయి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యం ఉంది. నిజానికి సర్వే వ్యవస్థ అన్నది చాలా ఉపయుక్తమైనది. తప్పులు ఏదైనా జరిగితే సరిదిద్దుకునేందుకు వాడుకోవచ్చు. ప్రజల మూడ్ ఇలా ఉంది అంటే వాటిని సెట్ రైట్ చేసుకుంటూ వెళ్ళేందుకు ఇవి ఉపయోగపడతాయి. కానీ, సర్వేలనే తప్పు దోవ పట్టిస్తూ తమకు అనుకూలంగా చేయించుకుంటూ తమను తాము మభ్యపెట్టుకుంటూ జనాలనూ మభ్యపెడుతూ వదులుతున్న కొన్ని సర్వేల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ అని అంటున్నారుఎవరితో బిజినెస్ రిలేషన్ ఉంటే వారికి అనుకూలంగా సర్వేలు చేసి ఇవ్వడం ఓ అలవాటుగా మారింది. దానివల్ల క్రెడిబిలిటీ ఆయా సంస్థలకే పోతోంది. మరి వాటికి కూడా సిద్ధపడి సర్వేలు చేస్తున్నారు అంటే దాని వెనుక ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అర్థం చేసుకోవాలని అంటున్నారు. సర్వేలు అంటే వెంటనే వచ్చే మాట ఫేక్ అని. జనాల మూడ్ ఏమిటో తెలియదు కానీ, భారీ నెంబర్లు వేసి ఫలానా పార్టీ గెలుస్తుంది అని వన్ సైడెడ్‌గా చెప్పేస్తున్న సర్వే రాయుళ్ళను అంతా చూస్తున్నారు. జాతీయ సంస్థలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. వారికి ఉన్న ప్రయోజనాలు ఏమిటో, ఎవరిని నెత్తిన పెట్టుకుని వస్తున్నారో, జనాల చేత ఎవరిని మోయించాలని చూస్తున్నారో, దాని వెనక వారికి ఉన్న ఇంట్రెస్ట్ ఏమిటి అన్నది అందరికీ తెలుసు. ఇలాంటి ఫేక్ సర్వేలను చూసిన జనాలు మాత్రం అసలు నమ్మడం మానేస్తున్నారు. కేవలం పలుకుబడి డబ్బులకు లొంగిపోయిన ప్రతిష్టాత్మకమైన జాతీయ సంస్థలు కూడా సర్వేలు ఇస్తున్నాయంటే దిగజారుడు పోకడలకు ఇది నిదర్శనం అని అంటున్నారు.నాలుగు నెలల క్రితం తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన అనేక సర్వేలు తప్పని నిరూపించబడ్డాయి. ఇప్పుడు ఏపీలో వస్తున్న సర్వేల తీరుని కూడా జనాలు తమ తీర్పు ద్వారా ఎక్కడో పెడతారు అనే అంటున్నారు. మొత్తానికి సర్వేలకు కాలం చెల్లింది అనే అనుకుంటున్నారు మెజారిటీ జనాలు. దిగజారుడు తీరుతో ఇస్తున్న సర్వేలు వస్తున్న పోకడలు చూసిన విద్యావంతులు కానీ, టీవీలు చూస్తున్న వారు కానీ సోషల్ మీడియాలో చురుకుగా ఉండేవారు కానీ, అసలు నమ్మడం లేదు సరికదా వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. గ్రౌండ్ రియాల్టీస్ అన్నవి అక్కడ ఉన్న ఓటర్లకు తెలుస్తాయి. అలాగే, అభ్యర్థులకు ఎంతో కొంత నాడి అర్థం అవుతుంది. ఇక రాజకీయ పార్టీల అధినేతలు జనాల్లోకి వెళ్తున్నపుడు జనంలో వచ్చే స్పందన వల్ల కొంత అర్థం చేసుకోగలుగుతారు. కానీ వాటిని పక్కన పెట్టి ఎక్కడో కూర్చుని అంకెల గారడీతో ఇచ్చే సర్వేలను నమ్ముకుంటే మాత్రం నిండా మునగడం ఖాయమని అంటున్నారు.

## ఇంటర్ ఫెయిలయిన విద్యార్దిని ఆత్మహత్య

మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో ఫెయిల్ కావడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. దోరగారి పల్లే లో తేజశ్విని ఉరివేసుకోని అత్మహత్య చేసుకుంది. ఇంటర్ పెయిలైనందుకు మనస్థాపం చెంది అత్మహత్యకు పాల్పడింది.

# ఆగివున్న లారీని ఢీకొన్నకారు ముగ్గురు మృతి



నెల్లూరు కావలి గౌరవరం టోల్ ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీ ని  కారువెనకనుంచి ఢీకొట్టింది. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెదారు. మరొకరి ఒకరి పరిస్థితి విషమంగా వుంది. ఘటనలో  డ్రైవర్ కు స్వల్ప గాయాలుఅయ్యాయి. క్షతగాత్రులను కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.



చెన్నై నుండి లక్నో కి ఏసీ లతో వెళ్తున్న కంటైనర్ లారీ.. చెన్నై నుండి ఏలూరుకు వెళుతున్న స్విఫ్ట్ కారు అతివేగంగా  ఢీకొట్టడంతో ఘటన జరిగింది. లారీ కింద ఇరుక్కున్న కారు ను క్రేన్  సహాయంతో బయటకు లాగానే డీఎస్పీ వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని  సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# 1000 కోట్ల ఆదాయం... 1000 కోట్ల బంగారం

తిరుమల, ఏప్రిల్ 24,తిరుమల శ్రీనివాసుని సన్నిధి నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా వెలిగిపోతూ ఉంటుంది. వివిధ రాష్ట్రాల నుంచి స్వామివారి దర్శనం కోసం లక్షలాదిగా జనం తరలి వస్తుంటారు. భక్తి శ్రద్ధలతో వేంకటేశుని ఆరాధన చేస్తారు. దీంతో నిత్యం గోవింద నామ స్మరణంతో తిరుమల గిరులు మార్మోగుతుంటాయి. తిరుమల వెళ్లిన భక్తులు స్వామివారికి విలువైన కానుకలు సమర్పిస్తుంటారు. వందలాది ఏళ్లుగా ఏడుకొండల స్వామికి వివిధ రూపాలలో కానుకలు సమర్పించే భక్తుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూ వస్తోంది. అలాగే శ్రీనివాసుడి ఆదాయం కూడా పెరుగుతోంది. గత కొన్నేళు ్లగా శ్రీవారి హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. తిరుపతి దేవస్థానం హుండీలో కాసుల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 2023-24 ఏడాదిలో రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ ఏడాదికి గాను రూ.1,161కోట్లు నగదు, 1,031 కేజీల బంగారం శ్రీవారి హుండీ ద్వారా వచ్చినట్లు సమాచారం.టీటీడీ ఈ మొత్తాన్ని డిపాజిట్ చేసింది. దీంతో దేవస్థాన డిపాజిట్లు మొత్తంగా రూ.18 వేల కోట్లకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ మొత్తానికి ప్రస్తుతం ఏటా లభించే వడ్డీ రూ.1,200 కోట్లు దాటిందట. గత ఐదేళ్ల కాలంలో వడ్డీ బాగా పెరిగినట్టు తెలుస్తోంది. 2018 నాటికి ఏటా లభించే వడ్డీ రూ.750 కోట్లు ఉండగా.. ఇప్పుడు మరో రూ.500 కోట్లు యాడ్ అయి వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1,200 కోట్లకు చేరింది. వేసవి కావడంతో రోజురోజుకు తిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. దీంతో శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. ఫ్రీ దర్శనం కోసం భక్తులు కంపార్ట్మెంట్లలో వేచి ఉండక తప్పడం లేదు. ఈ క్రమంలోనే శ్రీవారి హుండీ ఆదాయం కూడా పెరుగుతూ వస్తోంది. గత కొన్ని నెలలుగా శ్రీవారి హుండీ ఆదాయం ప్రతి నెల 100 కోట్లు దాటుతోంది. కేవలం హుండీ ద్వారా సంవత్సరానికి 1200 కోట్లకు పైగా ఇన్కమ్ వస్తోంది. దీనికి దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు ఇచ్చే విలువైన కానుకలు అదనం.

# చిరంజీవి చుట్టూ ఏపీ రాజకీయాలు

విజయవాడ, ఏప్రిల్ 24, ఒక్క జగన్ తప్ప వేరే నాయకుడిని ఒప్పుకునే స్థితిలో వైసిపి శ్రేణులు లేవు. వారికి నాయకుడంటే జగన్. జగన్ తప్ప మరే ఇతరులు ప్రజలకు మంచి చేయలేదు అన్నది వారి భావన. తమలాగే అందరూ జగన్ను గౌరవించాలి. ఆయనను ఆరాధించాలి. అంతేతప్ప విభేదించకూడదు. అంతకుమించి ఎదిరించకూడదు. తమ ప్రత్యర్థి పార్టీల నేతలతో సైతం కలవకూడదు. ఇది వైసిపి సగటు అభిమాని అభిప్రాయం. అయితే తాజాగా చిరంజీవి ఓ ఇద్దరు సన్నిహిత నేతలను ఆశీర్వదించారు. వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. దీంతో వైసీపీ శ్రేణులు చిరంజీవిని టార్గెట్ చేసుకున్నాయి. పోసాని కృష్ణ మురళి బయటకు వచ్చి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చివరకు సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి అయితే ఎవరు వచ్చినా పర్వాలేదు.. సింహం సింగిల్ గా వస్తుందని.. చిరంజీవిని అవమానించేలా మాట్లాడారు. దీనిపై స్ట్రాంగ్ గా పవన్ రియాక్ట్ అయ్యారు.అయితే గతంలో మూడు రాజధానుల అంశం విషయంలో చిరంజీవి జగన్ నిర్ణయాన్ని స్వాగతించారు. అప్పట్లో చిరంజీవిని ఓన్ చేసుకోవడంలో వైసీపీ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. పవన్ కళ్యాణ్ కు మించి జగన్ ను చిరంజీవి సోదరుడిలా భావిస్తున్నారని ఊరువాడ ప్రచారం చేశారు. చిత్ర పరిశ్రమకు సంబంధించి సమస్యలపై జగన్తో చర్చలు జరిపినప్పుడు రహస్యంగా ఫోటోలను, వీడియోలను చిత్రీకరించి తమకు అనుకూలంగా ప్రచారం చేసుకున్నారు.అయితే ఇప్పుడు అదే చిరంజీవి ఓ ఇద్దరు సన్నిహిత నేతలకు మద్దతు ప్రకటించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే ఇందులో కీలక నేతలు, పోసాని వంటి వారు బయటకు వచ్చి మాట్లాడడం వ్యూహాత్మకమే అని తెలుస్తోంది.మొన్న ఆ మధ్యన టిడిపి నేత పట్టాభి మాదర్చోత్ అనే పదాన్ని జగన్ పై వాడారు.

అది రచ్చ రచ్చకు దారితీసింది. తెలుగుదేశం కేంద్ర కార్యాలయం పై దాడి వరకు వచ్చింది. దీని వెనుక దేవినేని అవినాష్ పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించి పైపై కేసుల నమోదుతో పోలీస్ అధికారులు చేతులు దులుపుకున్నారు. అప్పట్లో జగన్ దీనిపై స్పందించారు. బీపీలు వస్తే ఇటువంటి ఘటనలు సహజం అని తేల్చి చెప్పారు. అయితే ఇప్పుడు చిరంజీవిని టార్గెట్ చేసుకోవడం పై పవన్ తో పాటు చంద్రబాబు స్పందించారు. ఈ ఘటన నేపథ్యంలో మెగా అభిమానులు ఏకతాటి పైకి వచ్చారు. చివరకు వైసీపీని అభిమానించే చిరు అభిమానులు సైతం ఆలోచనలో పడ్డారు. అయితే మునుపటిలా జగన్ బీపీలు వస్తే.. ఈ విధంగా వ్యవహరిస్తారని చెప్పలేదు. అందుకే దిద్దుబాటు కోసం సజ్జల మరోసారి మీడియా ముందుకు వచ్చారు. తమకు చిరంజీవిపై ఎటువంటి కోపం లేదని.. బ్యాంకులను మోసం చేసే వ్యక్తిని పక్కన పెట్టుకుని మాట్లాడారని.. అందుకే స్పందించాల్సి వచ్చిందని.. చిరంజీవి రాజకీయాల్లోకి వస్తే ఆహ్వానిస్తామని కూడా సజ్జల చెప్పుకొచ్చారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు.

# తమ్మినేని ఫేక్ డిగ్రీ....ప్రచారం

శ్రీకాకుళం, ఏప్రిల్ 24, స్పీకర్ తమ్మినేని సీతారాం డిగ్రీ సర్టిఫికెట్ అంశం మరోసారి బయటకు వచ్చింది. ఆముదాలవలస నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తన అఫీడవిట్ ను సమర్పించారు. అందులో తన విద్యార్హతలను ప్రస్తావించారు. తనది డిగ్రీ డిస్కంటిన్యూగా పేర్కొన్నారు. దీంతో డిగ్రీ సర్టిఫికెట్ సమర్పించి లా అడ్మిషన్ ఎలా చేసుకున్నారన్నది ఇప్పుడు ప్రశ్న. గత కొద్ది రోజులుగా తమ్మినేని డిగ్రీ సర్టిఫికెట్ అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. హైదరాబాదులో ఓలా కాలేజీలో అడ్మిషన్ పొందారు ఆయన. ఇందుకోసం డిగ్రీ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అయితే ఆయన ఫేక్ డిగ్రీ సర్టిఫికెట్ ఇచ్చారన్న విషయం టిడిపి బయట పెట్టింది. కానీ మరుగున పడిపోయింది. ఇప్పుడు మరోసారి బయటకు వచ్చింది.గత ఎన్నికల్లో వైసీపీ తరపున తమ్మినేని గెలిచారు. అసెంబ్లీ స్పీకర్ గా ఎంపికయ్యారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నా రాజకీయాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. పొలిటికల్ కామెంట్స్ తో తన పదవిని గడిపేశారు. ఈ క్రమంలో ఆయన అధికార పార్టీకి అనుకూలంగా పనిచేశారు. తాను వైసీపీ ఎమ్మెల్యేను అని.. తరువాతే స్పీకర్ అని తేల్చి చెప్పారు. దీంతో రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అయ్యారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓ లా కాలేజీలో తమ్మినేని అడ్మిషన్ పొందారు. అది డిగ్రీ తర్వాత చేసే కోర్స్. ఈ క్రమంలో దూర విద్య ద్వారా డిగ్రీ చేసినట్లు చూపారు. కానీ సంబంధిత డిగ్రీ సర్టిఫికెట్ జారీ చేసిన సంస్థ.. తాము జారీ చేయలేదని స్పష్టం చేసింది. దీంతో ఇది ఫేక్ గా తేలింది.అయితే తమ్మినేని ఫేక్ సర్టిఫికెట్లపై తెలుగుదేశం పార్టీ ఫిర్యాదులు చేసింది. కానీ తెలంగాణలో కెసిఆర్ రూపంలో అనుకూల సర్కారు ఉండడంతో దీనిపై ఎటువంటి విచారణ జరగలేదు. ఈ అంశం మరుగున పడింది. తెలుగుదేశం పార్టీ కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే తాజాగా ఆమదాలవలస వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని.. తన విద్యార్హతను డిగ్రీ డిస్కంటిన్యూగా చూపారు. దీంతో ఈ అంశం మరోసారి బయటకు వచ్చింది. ఇప్పుడు ఇది టిడిపికి ప్రచార అస్త్రం గా మారనుంది. ఒక రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న తమ్మినేని ఈ విధంగా వ్యవహరించడాన్ని తెలుగుదేశం పార్టీ హైలెట్ చేసే అవకాశం కనిపిస్తోంది.

# మాధవీలతకు అంత ప్రాధాన్యమా...

హైదరాబాద్, ఏప్రిల్ 24, పార్లమెంటు ఎన్నికల వేళ అందరినీ ఆకర్షిస్తున్న లోక్‌సభ స్థానాల్లో హైదరాబాద్ ఒకటి. మజ్లిస్ పార్టీకి కంచుకోట అయిన ఈ స్థానంలో ఆ పార్టీ అధినేత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984 నుంచి 1999 వరకు ఆరుసార్లు ఎంపీగా విజయం సాధించారు. ఆ తర్వాత 2004 నుంచి 20019 వరకు ఆయన కొడుకు ప్రస్తుతం ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ నాలుగుసార్లు ఎంపీగా విజయం సాధించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఈ స్థానం ఎంఐఎం అధీనంలోనే ఉంటోంది. ఈ సారి ఎలాగైనా ఎంఐఎంను హైదరాబాద్‌లో ఓడించాలని లక్ష్యంగా పెట్టుకుంది భారతీయ జనపార్టీ. ఈ క్రమంలోనే ఇక్కడ కొంపెల్ల మాధవీలతను అభ్యర్థిగా బరిలో దించింది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి హైదరాబాద్‌పై పడింది.హిందుత్వ ప్రచారంతో కొన్ని నెలలుగా మీడియా, సోషల్ మీడియా ప్రచారంతో అనూహ్యంగా వెలుగులోకి వచ్చారు మాధవీలత. తెలంగాణ బీజేపీతో సంబంధం లేకపోయినా ఢిల్లీ పెద్దల ఆశీస్సులతో ఆమె హైదరాబాద్ టికెట్ తెచ్చుకున్నారు. దీంతో స్థానిక నేతలు మాధవీలతపై గుర్రుగా ఉన్నారు. అయితే నేరుగా ప్రధాన మంత్రి కార్యాలయం నుంచే మాధవీతల ప్రచార కార్యక్రమాలు పర్యవేక్షిస్తుండడం, అందులో పాల్గొంటున్న నేతల గురించి ఆలోచిస్తుండడంతో స్థానిక నేతలంతా సైలెంట్‌గా ఉంటున్నారు. ప్రచారంలో మాధవీలతతో పాల్గొంటున్నారు.ఇక ఇటీవల మాధవీలత ఇండియా టీవీ నిర్వహించిన ఆప్‌కి అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వీడియోను మోదీ స్వయంగా వీక్షించారు. అందులో ఆమె చెప్పిన సమాధానాలు, స్ఫూర్తిదాయక వ్యాఖ్యలను చూసి స్వయంగా ట్వీట్ చేశారు. మాధవీలత ఆప్‌కీ అదాలత్ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలని కోరారు. దీంతో మాధవీలతకు మరింత ప్రాధాన్యం పెరిగింది. సీనియర్ నేతలు ఎందరో ఉన్న బీజేపీ సభ్యత్వం లేకుండానే టికెట్ తెచ్చుకుని, ఇప్పుడు మోదీలో కీర్తింపబడడంతో మాధవీలత పేరు మరింత మార్మోగింది. మోదీ ట్వీట్‌తో మాధవీలత కార్యక్రమానికి 3.6 మిలియన్ల వ్యూస్ వచ్చాయి.హైదరాబాద్‌లో ఎంఐఎంను కట్టడి చేయడం అంత ఈజీ కాదు. ఒవైసీని ఢీకొట్టడం పెద్ద సవాల్. కానీ దానిని బీజేపీ స్వీకరించింది. ఆ బాధ్యతను మాధవీలత భుజస్కందాలపై పెట్టింది. దీంతో ఆమెకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. తద్వారా ఒవైసీ ప్రాధాన్యం తగ్గించే ప్రయత్నం చేస్తోంది. మరి బీజేపీ టార్గెట్ ఏమేరకు నెరవేరుతుందో చూడాలి.

# విన్నింగ్ ఎంపీ...కథ...

సూరత్, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)పార్లమెంటు ఎన్నికల్లో సంచలనం నమోదైంది. ఎన్నికలకు ముందే బీజేపీ తొలి సీటును తన ఖాతాలో వేసుకుని బోణి కొట్టింది. లోక్ సభ ఎన్నికల ఫలితాలకు ముందే.. సూరత్ లోక్‌సభ స్థానం గెలిచి చరిత్ర సృష్టించింది.. గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాల్లో ఒకదానిని బీజేపీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ అభ్యర్థి ముఖేశ్‌దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వాస్తవానికి సూరత్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ముఖేశ్ దలాల్, కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్‌కుంభానీతోపాటు మరో ఏడుగురు నామినేషన్ వేశారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి నిలేశ్ సమర్పించిన బీఫాంను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో నామినేషన్ చెల్లుబాటు కాలేదు. దీంతో బరిలో బీజేపీ అభ్యర్థితోపాటు మరో ఏడుగురు స?వతంత్రులు మిగిలారు. ఇక సోమవారం స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేసిన ఏడుగురు స్వతంత్రులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. చివరగా బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ప్యారేలాల్ భారతి బీఫాంను ఉపసంహరించుకున్నారు. దీంతో రిటర్నింగ్ అధికారి ఈ సీటును పోటీ లేనిదిగా పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి ముఖేశ్‌దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.సూరత్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని నామినేషన్ దాఖలు చేశారు. అందులో ముగ్గురు ప్రతిపాదిత అభ్యర్థులు సంతకాలు చేశారు. తర్వాత ఆ ముగ్గురు నామనేషన్ పత్రాల్లోని సంతకాలు తమవి కావని జిల్లా ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించారు. దీంతో నామినేషన్ దాఖలు చేసిన మూడు రోజుల వరకు హైడ్రామా కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని ప్రతిపాదకులుగా అతని బావమరిది జగదీష్ సవాలియా,  అతని మేనల్లుడు ధృవిన్ ధమేలియా, భాగస్వామి రమేశ్ పొల్లారా అభ్యర్థనను కూడా ఎన్నికల అధికారి వీడియో రికార్డింగ్ చేశారు. ప్రతిపాదకుల వాదనను అనుసరించి, ఎన్నికల అధికారి కాంగ్రెస్ అభ్యర్థికి సమాధానం ఇవ్వడానికి ఒక రోజు సమయం ఇచ్చారు. ఎన్నికల అధికారికి సమాధానమివ్వడానికి నీలేష్ కుంభానీ తన న్యాయవాదితో వచ్చారు. అయితే ముగ్గురు ప్రతిపాదకులలో ఒక్కరు కూడా హాజరుకాలేదు. దీంతో అతని నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి? ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించారు.

# గాలికే కూలిపోతున్న వంతెనలు

వరంగల్, ఏప్రిల్ 24,రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, రోడ్లు, వంతెనలు, చెక్ డ్యామ్‌లు నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఆ పార్టీ అధికారంలో ఉండగానే గతేడాది అక్టోబర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపయాయి. దీనిపై ఒకవైపు విచారణ జరుగుతోంది. తాజాగా అలాంటి నాసిరకమైన నిర్మాణ లోపమే తాజాగా మళ్లీ బయటపడింది. పెద్దపల్లి ?జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దులోని ముత్తారం, టేకుమట్ల మండలాల మధ్య మానేరు నది పై నిర్మాణం చేస్తున్న వంతెన రాత్రి వీచిన గాలికి కుప్పకూలింది.పెద్దపల్లి జిల్లా ముత్తారం ? జయశంకర్ భూపాలపల్లి జిల్లా మధ్య 2016 లో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టింది. అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్, ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. 8 సంవత్సరాలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి కాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలను మూడేళ్లలో నిర్మించిన బీఆర్ఎస్‌సర్కార్ వంతెన పనులు మాత్రం కొనసా?. గిస్తూ వచ్చింది. ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయింది.ఏళ్లుగా నిర్మిస్తున్న ఈ వంతెన నాణ్యత ఏపాటితో ఒక్క గాలికి తేలిపోయింది. సోమవార రాత్రి వీచిన గాలికి వంతెనలో మూడు పిల్లర్లపై ఉన్న గార్డర్‌లు కిందపడిపోయాయి. దీంతో నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోవడంతో వంతెన కుప్పకూలిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఇలా నాసిరకంగా, నాణ్యత లేకుండా నిర్మించిన వంతెన నిర్మాణ పూర్తయి ఉంటే.. దానిపై వాహనాలు వెళు _న్నప్పుడు కూలిపోతే తీవ్ర ప్రాణ నష్టం జరిగేదని రెండు జిల్లాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస ఘటనలతో బీఆర్ఎస్ హయాంతో చేపట్టిన నిర్మాణాల నాణ్యతను పరిశీలించాలని కోరుతున్నారు. వంతెన గార్డర్లు అర్ధరాత్రి కూలిపోవడం, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరుగలేదు .జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మి ల్లపల్లి? పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన గ్యాడర్లు (బెడ్లు) సోమవారం రాత్రి వీచిన గాలికి (ఓడేడు పరిధిలో) కూలిపోయాయి. శకలాలు తాత్కాలిక రోడ్డుపై పడ్డగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత జూలై నెలలో వరదలకు టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్యలోని చలివాగు పై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకు పోవడం.. ఇప్పుడు గాలికి వంతెన కూలడం మండలంలో చర్చనీయాంశం అవుతుంది.

# జగన్ కూతుళ్ల భారీ పెట్టుబడులు

హైదరాబాద్, ఏప్రిల్  24,దేశంలో అత్యధిక ధనిక ముఖ్యమంత్రి జగన్ అని విపక్షాలు ఆరోపిస్తుంటాయి. కానీ తాను పేదనని.. పెత్తందారులతో పోరాడుతుంటానని జగన్ చెబుతుంటారు. అయితే ఆయన ఆస్తులు విలువ అక్షరాల 529.87 కోట్లు కావడం గమనార్హం. ఆయన భార్య భారతి పేరిట మరో 176.63 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న జగన్ తన ఎన్నికల అఫిడవిట్లో తన ఆస్తులు,అప్పుల వివరాలను వెల్లడించారు.అయితే గత ఐదేళ్లలో జగన్ సంపద భారీగా పెరిగింది.మొత్తం కుటుంబ ఆస్తుల విలువ 757.65 కోట్లు.నోరు తెరిస్తే పేద సీఎంనని జగన్ చెబుతుంటారు.కానీ ఆస్తుల విలువ చూస్తే వందల కోట్లు ఉన్నాయి.వీటిల్లో అత్యధిక మొత్తం వివిధ కంపెనీల్లో వాటాలు,పెట్టుబడుల రూపంలో ఉన్నవే. 2019లో జగన్ ఒక్కరి ఆస్తులు విలువ 375.20 కోట్లు. ఈ ఐదు సంవత్సరాల్లో ఆయన ఆస్తులు విలువ 154.67 కోట్ల మేర పెరిగింది. కుటుంబ సభ్యుల ఆస్తుల విలువ 247.27 కోట్ల మేర పెరిగాయి. అయితే జగన్ తో పాటు కుటుంబ సభ్యులకు ఒక్కరికి సొంత కారు లేదట. జగన్ పేరుతో ఒక బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియో వాహనం ఉంది. అది తన సొంతానిది కాదని.. హోం మంత్రిత్వ శాఖ సమకూర్చిన వాహనమని అఫిడవిట్లో ప్రస్తావించారు.సీఎం జగన్ కు ఏడు కంపెనీల్లో,ఆయన భార్యకు 22 కంపెనీల్లో, కుమార్తె హర్షిని రెడ్డికి ఏడు కంపెనీల్లో, వర్షా రెడ్డికి 9 కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి.పిల్లలిద్దరికీ విదేశాల్లో ఆస్తులు ఉండడం విశేషం. పెద్ద కుమార్తె హర్షిని రెడ్డికి రూ.1,31,75,471.. వర్షా రెడ్డికి రూ.1,54,78,466 విలువైన విదేశీ ఆస్తులు ఉన్నట్లు అఫీడవిట్లో పేర్కొన్నారు. మొత్తానికి అయితే తాను ఒక పేదను అని.. పెత్తందారులతో పోరాడుతున్నానని చెప్పిన జగన్ తన కుటుంబ ఆస్తులను అమాంతం పెంచుకోవడం విశేషం.

## జాతీయ నేతలు ఎప్పుడొస్తారు

హైదరాబాద్, ఏప్రిల్ 24  తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ ప్రచారం అంత ఉత్సాహంగా సాగడం లేదు. బీజేపీ  తెలంగాణ ముఖ్యనేతలు తమతమ నియోజకవర్గాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. వేరే నియోజకవర్గాలపై దృష్టి పెట్టడం లేదు. జాతీయ స్థాయి నేతల షెడ్యూల్‌పై స్పష్ట కనిపించడం లేదు.  బహిరంగ సభలు, ముఖ్యనేతలు ఇప్పటివరకైతే ఎవరూ కనిపించలేదు.  ఎన్నిలకు ఇంకా మూడు వారాల కన్నా తక్కువ సమయంమే ఉండటంతో  బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. వారానికి  మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.  ఈనెల 25న కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు.సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభకు అమిత్ షా హాజరుకానున్నారు. మెదక్ నుంచి ఆ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు బరిలో ఉన్నారు. ఈ సభ తర్వాత చెవెళ్ల, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌లో భారీగా సభలకు ప్లాన్ చేస్తోంది. అయితే వేరే రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం ఉండడంతో తేదీల ప్రకటన కాస్త ఆలస్యమైందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వారంలో మిగతా సభలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. ప్రధాని మోదీ ఎన్ని బహిరంగసభల్లో ప్రసంగిస్తారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఆయన ఏపీలో నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారు. కానీ తెలంగాణలో మాత్రం ఇంకా ఖరారు కాలేదు. మోదీ తో మూడు నాలుగు సభలు ఏర్పాటు చేస్తే.. బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినా వారెవరో..సామాన్యులకు తెలిసే అవకాశం లేకపోవడంతో ప్రయోజనం ఉండటం లేదు. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనను నమ్మే పరిస్థితి లేదని.. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేయలేకపోయిన కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దండగ అని బీజేపీ ప్రచారం చేస్తోంది. అయితే బీజేపీ అనుబంధ సంఘాలతో క్షేత్ర  స్థాయి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తోంది.  రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉన్న పోలింగ్ బూత్‌లకు 32 వేల బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.

# కనిపించని సినీతారలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 కాలజ్ఞానం ఏం చెప్పిందో తెలియదుగానీ ... దేశ రాజకీయాల్లో సినీరంగంనుంచి వచ్చిన చాలామంది రాజకీయాల్ని ప్రభావితం చేశారు. ఉన్నత పదువులు చేపట్టారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో రాజకీయాల్లో వారు తమ ఉనికిని చాటుకుంటూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్న సమయంలో సినీ తారల సందడి చాలా ఎక్కువగానే కనిపించింది. రాష్ట్రం విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడిన తర్వాత ఈ సందడి చాలా వరకు తగ్గిపోయింది. మరీ ముఖ్యంగా తెలంగాణలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఎలక్షన్ టైంలో సినిమావాళ్ల క్యాంపైన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉంటుంది. అయితే ఈ మధ్యన ఆ ఊపు తగ్గింది. మొన్న తెలంగాణా ఎలక్షన్స్ లో సినిమావాళ్ల ప్రచారాలు కనపడలేదు. సౌతిండియాలో సినిమా నటులు రాజకీయాల్లో ట్రెండ్ క్రియేట్ చేశారు. ఎంజీఆర్, ఎన్టీఆర్ వంటివారు రాజకీయాలకు కొత్త భాష్యాన్నే తెచ్చారు. తర్వాతి నుంచి ఎలక్షన్ టైమ్ లో సినిమావాళ్లు చేసే క్యాంపైన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఉంటూ వస్తోంది. పర్టిక్యులర్ గా తెలంగాణలో ఈ మధ్యన ఆ ఊపు తగ్గింది. మొన్న జరిగిన తెలంగాణా ఎలక్షన్స్ లో సినిమావాళ్ల ప్రచారాలు కనపడలేదు. ఏ పార్టీకి సపోర్ట్ చేస్తే ఏం జరుగుతుందో అనే భయం వారిని వెంటాడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత విజయశాంతి, బాబూ మోహన్ మాత్రమే సినీ రంగం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అలాగే గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అయితే ఒక్క బాబూ మోహన్ మాత్రమే పోటీ చేశారు. ఇక మొన్న జరిగిన తెలంగాణా ఎన్నికల్లో సినిమావాళ్లు ఎక్కువ మందే వస్తారని ఊహాగానాలు మీడియాలో వచ్చాయి. నిర్మాతలు దిల్ రాజు, రామ్ తాళ్లూరి, దర్శకుడు శంకర్, సినీ నటులు నితిన్, జీవిత, కత్తి కార్తీక తదితరులు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. దిల్ రాజు అధికార బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగే అవకాశాలున్నాయని తెగ ప్రచారం జరిగింది. ఎలక్షన్ టైమ్ లో పూర్తిగా సైలెంట్ అయిపోయారు. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా మొదటి నుంచి బీఆర్ఎస్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. గతంలో ఆయన హైదరాబాద్ నగరంలోని ఒక స్థానం నుంచి పోటీ చేయడానికి ఇంట్రస్ట్ చూపినా అదీ ఎందుకనో ముందుకు వెళ్లలేదు. ఈసారి కూడా ఆయన ఎలక్షన్ టైమ్ లో చిన్న ట్వీట్ కూడా చేయలేదు.మూడు ప్రదాన పార్టీల మధ్య హోరాహోరీగా జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో విజయశాంతి ఊసే కనబడటంలేదు, గొంతు వినబడటంలేదు. బీజేపీ మీద అసంతృప్తితో ఈమధ్యనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫైర్ బ్రాండ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హస్తంపార్టీలో చేరిన రెండుమూడురోజులు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు కాని తర్వాత మాయమైపోయారు. ఆమె పార్టీలోనే ఉన్నారా అనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున పార్టీ అధినేతలు, పెద్దలు ఉధృతంగా బహిరంగసభలు, రోడ్డుషోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగుల్లో పాల్గొంటున్నారు. మరి తనకు స్టార్ డమ్ ఉందని భావిస్తున్న విజయశాంతి మాత్రం ఇప్పటివరకు ఒక్కరంటే ఒక్క అభ్యర్థి తరపున ఎక్కడా ప్రచారంలో పాల్గొనలేదు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన నాయకురాలు, సహజనటి జయసుధ ఊహించని విధంగా బీజేపీలోకి వచ్చారు. మాయమయ్యారు. ఆమెనెవరూ కాషాయ పార్టీలో పట్టించుకున్నట్లు లేదు. ఇలా తెలంగాణ రాజకీయాల్లో తారల తళుకు బెళుకులు మాయమయ్యాయిహైదరాబాద్ నడిబొడ్డున నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జన సముద్రం మధ్య ఎన్టీ రామారావు టీడీపీ ని ప్రారంభించి.. దేశ రాజకీయాల్లోనే పెను ప్రభంజనం సృష్టించారు. ఆ తర్వాత ఆ స్థాయిలో సినీ తారలెవరూ ఇటు తెలంగాణ, అటు ఆంధ్రాలోనూ రాజకీయంగా ప్రభావం చూపలేదు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. అయితే ఆయన పార్టీ 18 స్థానాలకు పరిమితం అయింది. స్వయంగా చిరంజీవి రెండు చోట్ల పోటీ చేసి ఒకచోట మాత్రమే గెలిచారు. తర్వాత పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. తెలంగాణ నుంచి పురుడు పోసుకున్న టీడీపీ రాష్ట్రంలో కనుమరుగైన స్థాయికి చేరుకుంది. 2014లో బాబు మోహన్ ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం నుంచి గెలిచినప్పటికీ.. 2018లో ఓటమిపాలయ్యారు. 2023 ఎన్నికలో బీజేపీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ నేత దామోదర రాజనరసింహ చేతిలో ఓడిపోయారు. 2009లో వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో నటి 'జయసుధ' సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టిక్కెట్‌పై ఎన్నికయ్యారు.ఏపీ ఎలక్షన్స్ లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీకి దిగుతూండటంతో చాలా మంది సినిమా వాళ్లు ఆయనకు సపోర్ట్ గా ప్రచారంలోకి వస్తున్నారు. మరో ప్రక్క తెలుగుదేశం పార్టీ తరపున స్టార్ హీరో బాలకృష్ణ రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సినిమా వాళ్లు అంటే ప్రధానంగా రోజా, పోసాని కృష్ణ మురళి మాత్రమే కనపడతారు. సినీ నటుడు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ రకరకాల వాదాలు, వివాదాలతో జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు.

# యాత్రలో జనసమీకరణపై మల్లాగుల్లాలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 పార్లమెంట్ ఎన్నికలకు మరో 3 వారాల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేయాలని డిసైడ్ అయ్యారు కేసీఆర్. పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆదిలోనే అడ్డంకి ఏర్పడింది. లోక్ సభ ఎన్నికల ప్రచారంపై కేసీఆర్ అంత ఆసక్తిగా లేనట్లుగా కనిపిస్తోంది. ప్రతీ ఎన్నికలకు ముందు భారీ బహిరంగసభ పెట్టి నగారా మోగించే ఆయన ఈ పార్లమెంట్ ఎన్నికలకు బస్సు యాత్రతో సరిపెడుతున్నారు. దాన్ని కూడా వీలైనంత ఆలస్యంగా చేస్తున్నారు. సోమవారం నుంచి యాత్ర ప్రారంభించాలనుకున్నారు కానీ.. రెండు రోజుల వాయిదా తర్వాత ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు. మే 11వ తేదీ సాయంత్రానికి ప్రచార గడువు ముగుస్తుది. పొలంబాట, రోడ్ షోలు, కార్నర్ మీటింగులు చేయాలని కేసీఆర్ అనుకుంటున్నారు. ముగింపు సభను సిద్దిపేటలో నిర్వహిస్తారు. పార్టీ పెట్టిన తర్వాత ఎప్పుడూ ఎదుర్కోనంత క్లిష్టమైన పరిస్థితుల నేపథ్యంలో రెండు జాతీయ పార్టీలను ఢీకొట్టబోతున్నారు. నిజానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే జరుగుతోందన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో ఆ రెండు పార్టీల మధ్య బీఆర్ఎస్ మరింతగా నలిగిపోతోంది. రాష్ట్ర ఎన్నికల్లోనే పట్టించుకోని ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికల్లో పట్టించుకుంటారా అన్న ఆందోళన గులాబీ శ్రేణుల్లో ఉంది. కేసీఆర్ తుంటి గాయంతో గట్టిగా నిలబడలేని, నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. అయినా ఆయనకు తప్పడం లేదు. కేటీఆర్ ప్రచారభారాన్ని మోసేంత నేతగా మారలేదు. హరీష్ రావు మెదక్ కు పరిమితం అయ్యారు. మొత్తంగా కేసీఆర్‌కు ప్రచారం ప్రారంభించి పూర్తి చేయడం ఓ సవాలే.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి అగ్నిపరీక్షను ఎదుర్కొంటోంది. పదేండ్లు రాష్ట్రాన్ని ఏకచత్రాధిపత్యంతో పాలించిన కేసీఆర్ తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోకముందే లోక్ సభ ఎన్నికలు పార్టీ మనుగడకే సవాల్ విసురుతున్న పరిస్థితి ఉంది. లోక్ సభ ఎన్నికల్లో గణనీయ ఫలితాలు సాధించని పక్షంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రం సిద్ధించిన అనంతరం అప్రతిహతంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్. మూడోసారి అనూహ్యంగా పరాజయం పాలయ్యింది. తీవ్రమైన ఓటమి నుంచి కోలుకోకముందే నాలుగు నెలల స్వల్పకాలంలోనే పార్లమెంట్ ఎన్నికలు ముంచుకురావడం సవాల్‌గా మారింది. నిజానికి ఇలా రావడం గతంలో కేసీఆర్ వ్యూహమే. అప్పట్లో ప్లస్ అయిందేమో కానీ ఇప్పుడు మైనస్‌గా మారుతోంది.కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఇరుక్కోవడం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎజెండా కాగా, ఎన్నికల తర్వాత రాద్ధాంతంగా మారింది. కవిత అరెస్టు, జైలు బీఆర్ఎస్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాయి. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మెడకు చుట్టుకుంటోంది. కాళేశ్వరం సహా ఇతర అవినీతి స్కాములను కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీస్తోంది. ఇలా ఇబ్బందికరమైన వాతావరణం నెలకొనగా గోరుచుట్టుపై రోకలిపోటులా పార్టీ నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వలసపోవడం జరుగుతోంది. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్ద సంఖ్యలో సాగుతున్న వలసలు గులాబీ నాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో కేసీఆర్ బస్సు యాత్ర పెద్ద సాహసమే అవుతుంది.17 ఎంపీ స్థానాలకుగానూ ముగ్గురు సిట్టింగులకు బీఆర్ఎస్ అధినేత అవకాశం కల్పించారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాలు సిట్టింగులకు ఇచ్చారు. కరీంనగర్ సీటు గత ఎన్నికల్లో పోటీచేసిన బీ వినోద్ కుమార్‌కు దక్కింది. ఇక మిగిలిన 13 స్థానాల్లో కొత్తవారిని బరిలో దింపారు. ఓడిపోయే స్థానానికి పోటీ ఎందుకనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారన్న చర్చలు నడిచాయి. వలసలను నివారించేందుకు బుజ్జగింపులు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. చేవెళ్ళ టికెట్ రంజిత్ రెడ్డికి ముందుగా డిక్లేర్ చేసినప్పటికీ ఆ పార్టీని కాదంటూ అధికార కాంగ్రెస్‌లో చేరిపోయి పోటీకి సిద్ధమయ్యారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ మారుతున్నారని తెలిసి ఆయనను బలవంతంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్ళి బుజ్జగించినా ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. అంతేకాదు, వరంగల్ ఎంపీ అభ్యర్థి మారిపోయారు.ఇప్పుడు కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో సీనియర్లు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే కొంతమంది పెట్టెబేడా సర్దేసుకుని కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఉన్న ఆ కొందరు నేతలు లోన రగిలిపోతున్నారు. ఇప్పుడు వాళ్లంతా కోవర్టులుగా పనిచేయాలని భావిస్తున్నట్టు టాక్. అంతేకాదు కేసీఆర్ బస్సు యాత్రలో భాగస్వామ్యం కాకూడదని, జనసమీకరణ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పార్టీలో ఉన్న మరికొందరు నేతలు ఒకరితో ఒకరికి గిట్టక గ్రూపులు కడుతున్నారు. పైగా, జనసమీకరణకు తగినన్ని నిధులు కావాలి. జనం రాకపోతే నవ్వులపాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల రైతు సమస్యలపై పర్యటనలు చేసిన కేసీఆర్‌కు ప్రతిచోటా జనం లేకపోవడం కనిపించింది. దీంతో బస్సు యాత్ర మొక్కుబడిగా సాగే ఛాన్స్ ఎక్కువగా ఉందని అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేసీఆర్ తొలిసారిగా బస్సు యాత్ర నిర్వహిస్తుండగా, ఈ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి మరి.

# కొడుకుకు మద్దతుకోసం సిపిఎం కార్యాలయానికి జానారెడ్డి

నల్గోండ తన కొడుకు.. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలంటూ.. మాజీ సీఎల్పీ నేత సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయానికి వచ్చారు. బిజెపి ప్రభుత్వనీ మరోసారి అధికారంలోకి వస్తె.. దేశంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులా తయారైందని ఆయన అన్నారు. అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను ప్రభుత్వ విభాగాలను మోదీ ప్రభుత్వం కట్టడి చేస్తుందని దుయ్యబట్టారు. కేంద్రంలో ఇండియా కూటమి భాగస్వామ్యంగా ఉన్న సిపిఎం పార్టీ.. తన కుమారుడికి మద్దతు ఇయ్యాలని ఆయన కోరారు.

# రుణమాఫీ మంటలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు నెలల్లో 5 గ్యారంటీలను అమలు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ లో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు. సేవాలాల్ సాక్షిగా పంద్రాగస్టు లోగా రూ.2లక్షలు రుణమాఫీ చేస్తాం.. రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తావా అని హరీష్ మాట్లాడుతుండని మండిపడ్?రు పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నీ పార్టీని రద్దు చేసుకుంటావా? ఈ సవాల్ కు హరీష్ సిద్ధమా..? అని ప్రశ్నించారు. నేను మాట ఇస్తే ఎలా ఉంటుందో పోయి మీ మామను అడుగు అని సవాల్ చేశారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎందుకు ఓడించాలో ప్రజల వద్ద వంద కారణాలు ఉన్నాయి. రైతు రుణమాఫీపై మాట తప్పినందుకు, రైతు భరోసాపై మాట తప్పినందుకు, రూ.500 బోనస్‌పై మాట తప్పినందుకు, ఆసరా పెన్షన్లపై మాట తప్పినందుకు, మహిళలకు రూ.2,500 సాయం అందించనందుకు, కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని మాట తప్పినందుకు, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు.. కాంగ్రెస్‌ను ఓడించాలి. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఎందుకు చేయలేదు? 'పంద్రాగస్టులోపు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తవా? రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా?' అని సీఎం రేవంత్‌కు మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రైతుబంధు ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తారా? అని ఎద్దేవా చేశారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయటం తగదని సీఎంకు హితవు పలికారు. ఆగస్టు 15న రుణమాఫీ చేస్తానని ఎవరి చెవుల్లో పువ్వులు పెడతావని ప్రశ్నించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు.

# స్కిల్ శిక్షణలో బయోమెట్రిక్ మోసాలతో కేంద్రానికి టోకరా

## తెరపైకి బయోమెట్రిక్ స్కామ్

మంచిర్యాల, ఏప్రిల్ 24 మగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ బయోమెట్రిక్ ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. ముఠాకు చెందిన నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి నకిలీ ఫింగర్ ప్రింట్ మిషిన్, లిక్విడ్, నకిలీ వేలి ముద్రలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకున్నారు.రామగుండం సీపీ శ్రీనివాస్ సమక్షంలో నిందితుల్ని పోలీసులు ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలం గజ్జెర గ్రామానికి చెందిన పిఎంకెకె భార్మణి మల్లిఖార్జున్, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేటకు చెందిన షేక్ సలీమ్ జాఫర్, అదే గ్రామానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ పాటిబండల వెంకటేశ్వర్లు, మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొత్తపల్లి దేవేందర్‌లు ఈ మోసానికి పాల్పడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కౌశల్య కేంద్రం పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కోసం వివిధ కోర్సులను ఉచితంగా అందిస్తున్నారు.దేశంలోని నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం భోపాల్‌కు చెందిన అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కుఅప్పగించింది. ఈ సంస్థకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో కార్యాలయం ఏర్పాటు చేశారు.సాహిల్ వలి భోపాల్లోని ప్రధాన కార్యాలయ నిర్వాహకుడిగా, ఆవునూరి శ్రీనివాస్ హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ లో కార్యాలయ ఇంఛార్జిగా ఉన్నారు. హైదరాబాద్ కార్యాలయం పరిధిలో మంచిర్యాలతోపాటు హుజూర్ నగర్, జనగామలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఉన్నాయి.నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఏ1 మల్లికార్జున్ మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా పనిచేస్తున్నాడు. 2020 నుండి, ప్రతి సెంటర్లో సంవత్సరానికి 320 మంది చొప్పున నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఇస్తున్నారు. ఈ కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కో యువతకు రూ.13వేల చొప్పున నిధులు మంజూరు చేసేది.ఈ ఏడాది నుంచి విద్యార్థుల సంఖ్యను 720కి పెంచి ఒక్కో యువతకు రూ.13వేలు కేటాయించారు. ఈ కోర్సులకు హాజరయ్యే అభ్యర్థుల హాజరు ఆధారంగా మాత్రమే నిధులు కేటాయిస్తారు. మంచిర్యాల కేంద్రంలో ఈ ఏడాది 300 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ప్రస్తుతం ప్రతిరోజు సగటున 50 మంది హాజరవుతుండడంతో సంస్థ నిర్వాహకుడు అవునూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల సెంటర్ ఇన్చార్జి మల్లికార్జున్, సలీం జాఫర్ లసహాయంతో 250 మంది అభ్యర్థుల నకిలీ వేలిముద్రలు సృష్టించారు.వెంకటేశ్వర్లు, హాజరుకాని అభ్యర్థులను బయోమెట్రిక్ మిషన్ ద్వారా నకిలీ వేలిముద్రలతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి లక్షలాది రూపాయల నిధులు కొల్లగొట్టారు.మంచిర్యాల పీఎంకేకే ఖఓజఖ సెంటర్లో బయోమెట్రిక్ హాజరు కోసం నకిలీ వేలిముద్రలు వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ తో పాటు మంచిర్యాల పోలీసులు దాడి చేసి ఆఫీస్ ఇన్చార్జ్ గా ఉన్న కొత్తపల్లి దేవేందర్ ను పట్టుకున్నామని రామగుండం సీపీ తెలిపారు.దేవేందర్ ఇచ్చిన సమాచారం మేరకు విద్యార్థుల నకిలీ వేలి ముద్రలను, హాజరు రిజిస్టర్లు మొదలైనవి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అతీ.ఔనీ.268/2024, జ/బవఇ.420, 465, 468 తీ/లి 34 ఎఖఅ నమోదు చేశామని సిపి చెప్పారు. దేవేందర్ వాంగ్మూలం ఆధారంగా మంచిర్యాల పోలీసులు పీఎంకేకే సెంటర్ మేనేజర్గా ఉన్న ఏ1) బర్మానీ మల్లికార్జున్ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని విచారించామన్నారు.బర్మానీ మల్లికార్జున్ అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజర్ గా పనిచేస్తున్నాడు. వారి ప్రధాన కార్యాలయం భోపాల్‌లో ఉంది.తెలంగాణా ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. దాని ఇన్ఛార్జ్ అవనూరి శ్రీనివాస్, వారి పథకం ప్రకారం, అతను వరంగల్ జిల్లా నర్సంపేటలోని పీఎంకేకే కేంద్రానికి ఇన్చార్జిగా ఉన్న విజయ్ ను సంప్రదించి నకిలీ వేలిముద్రల గురించి సమాచారం ఇచ్చాడు.దీంతో మల్లికార్జున్ నర్సంపేటలో టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు వద్దకు వెళ్లి విద్యార్థుల వేలిముద్రలు వేయించాలని కోరాడు. ఆపై వెంకటేశ్వర్లు హార్డ్ వేర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న సలీమ్ జాఫర్ సహాయంతో 250 నకిలీ వేలిముద్రల ముద్రలు సేకరించారు.బయోమెట్రిక్ పరికరంలో వాటిని నిత్యం వినియోగించి, హాజరుకాని విద్యార్థుల కోసం వేలిముద్రల్ని రూపొందించాడు. ఏజెన్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి శిక్షణ ఇచ్చినట్టు నివేదికలు ఇచ్చి నిధులు డ్రా చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలం మేరకు మంచిర్యాల పోలీసులు నర్సంపేటలో వెంకటేశ్వర్లు, సలీమ్ జాఫర్లను పట్టుకుని నిందితులను అరెస్టు చేశామన్నారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారులైన భూపాల్ కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్‌లను అరెస్టు చేయాల్సి ఉంది.

# గులాబీలో వర్గ విభేధాలు

వరంగల్, ఏప్రిల్ 24, మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలో నుంచి కీలక నాయకులు బయటికి వెళ్లిపోతూ బలహీనంగా మారుతున్న సందర్భంలో ఉన్న నాయకుల మధ్య వర్గవిభేదాలు రాజుకుంటున్నాయి. మహబూబాబాద్‌లో సభా వేదిక మీద బీఆర్ఎస్‌లో నెలకొన్న విభేదాలు బయటపడ్డాయి. మహబూబాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్ పై మాలోత్ కవిత పోటీ చేస్తున్నారు. ఆమె సిట్టింగ్ ఎంపీ. మంగళవారం ఆమె నామినేషన్ వేశారు. అనంతరం, నిర్వహించిన ఓ కార్యక్రమంలో పార్టీ నాయకుల మధ్య విభేదాలు వేదిక మీద బయటపడ్డాయి. మాలోత్ కవిత ఈ ఘర్షణను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు.ఎమ్మెల్సీ రవీందర్ రావు వర్గీయులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ల మధ్య చిచ్చు రగిలింది. వేదిక మీది నుంచే శంకర్ నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉండి మరో పార్టీకి సేవ చేయడం మంచిది కాదని మాట్లాడారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దారని కామెంట్ చేశారు. అలాంటివి పునరావృతం కావొద్దని అన్నారు. అలాంటి వారిపై పార్టీ హైకమాండ్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం రేగింది. ఎమ్మెల్సీ రవీందర్ కూడా మైక్ తీసుకుని మాట్లాడారు. దీంతో ఎమ్మెల్సీ రవీందర్ రావు శంకర్ నాయక్‌ను ఉద్దేశించి.. పరిహాసంగా ఉన్నదా? వేదిక మీద ఏం మాట్లాడుతున్నావ్? అని అన్నట్టు తెలిసింది. ఇంతలోనే మాలోత్ కవిత శంకర నాయక్ దగ్గరి నుంచి మైక్ తీసుకుని జై తెలంగాణ అనే నినాదాలు ఇచ్చారు. మళ్లీ మైక్ తీసుకున్న శంకర్ నాయక్ తన మైక్ తీసుకుని ఎందుకు మాట్లాడనివ్వడం లేదని ప్రశ్నించారు. 'చూసుకుందామంటే చూసుకుందాం' అని అన్నారు. ఇక్కడ ఎవరూ భయపడటం లేదని వివరించారు. దీంతో వేదికపై ఉన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇతర సీనియర్ నాయకులు వారికి సర్దిచెప్పారు.అసలే బీఆర్ఎస్ బలహీనపడుతున్నది. సీనియర్లు జంప్ అవుతుండటం, కాంగ్రెస్, బీజేపీ దూకుడు అనూహ్యంగా పెరగడం ప్రధానంగా కారు పార్టీకి ఇబ్బందిగా మారింది. లోక్ సభ ఎన్నికల్లో విజయంతో అసెంబ్లీ ఓటమితో కలిగిన నైతిక బలహీనతను సరిచేయాలని అనుకుంటున్నది. కానీ, పార్టీలోని అంతర్గత విభేదాలు కూడా రచ్చకెక్కుతున్నాయి.మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్‌డ్ ఎంపీ స్థానం నుంచి మూడు పార్టీల నుంచీ సీనియర్ నాయకులే బరిలో ఉన్నారు. ముగ్గురికీ ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనుభవం ఉన్నది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత 2019లో తొలిసారి లోక్ సభలో అడుగుపెట్టారు. అంతకు ముందు బీఆర్ఎస్ టికెట్ పైనే గెలిచి అజ్మీరా సీతారాం నాయక్ పార్లమెంటుకు వెళ్లారు. ఇప్పుడు సీతారాం నాయక్ బీజేపీ టికెట్ పై మహబూబాబాద్ నుంచి బరిలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ పోటీ చేస్తున్నారు. బలరాం నాయక్ కూడా పార్టీ బలంగా ఉన్నప్పుడు గెలవడమే కాదు.. కేంద్రంలో మంత్రి పదవి కూడా చేపట్టారు. ఈ సారి రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి కలిసివస్తున్న నైతికంగా ధైర్యం, కార్యకర్తల ఉత్సాహం బలరాం నాయక్‌కు ఉపయోగపడవచ్చు.మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలుండగా.. అందులో భద్రాచలం మినహా ఆరు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మొత్తం అసెంబ్లీ సెగ్మెంట్‌లు కాంగ్రెస్ చేతిలోనే ఉండటం బలరాం నాయక్‌కు కలిసి రానుంది.గత లోక్ సభ ఎన్నికల్లోనూ బలరాం నాయక్‌కు మంచి ఓట్లే వచ్చాయి. గెలిచిన మాలోత్ కవితకు 4.62 లక్షల ఓట్లు పడగా.. బలరాం నాయక్‌కు 3.15 లక్షల ఓట్లు పడ్డాయి. ఆయన రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఈ సారి బలరాం నాయక్ గెలిచి తీరుతారని హస్తం వర్గాలు చెబుతున్నాయి.

# నాగర్ కర్నూలు నీదా...నాదా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 24 లంగాణలో జరగనున్న లోక్‌సభ స్థానాల్లో నాగర్ కర్నూల్ ఒకటి. ప్రతి ఎన్నికలోనూ ఇక్కడి ఓటర్లు విలక్షణ తీర్పునిస్తారనే పేరుంది. ఈ ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానంలో గద్వాల, అలంపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఆలంపూర్, అచ్చంపేట ఎస్సీ రిజర్వ్‌డ్ కాగా.. మిగిలిన నియోజకవర్గాలు జనరల్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 7 స్థానాల్లో గద్వాల, ఆలంపూర్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నాగర్‌కర్నూల్ స్థానంలో 17.32 లక్షల ఓటర్లున్నారు. వీరిలో సుమారు 20% ఎస్సీ ఓటర్లుండగా, ఎస్టీ ఓటర్ల సంఖ్య దాదాపు 1.6 లక్షలు. ఇక్కడ 3.75 లక్షల వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లున్నాయి. మొత్తం ఓటర్లలో 88 శాతం మంది గ్రామీణ ప్రాంతాల వారే.ఈసారి నాగర్ కర్నూల్ స్థానంలో త్రిముఖ పోరు జరుగుతుండగా, ఈ పోరులో కాంగ్రెస్, బీజేపీలు ముందున్నాయి. కాంగ్రెస్ నుంచి పార్టీ సీనియర్ నేత డా. మల్లు రవి, బీజేపీ నుంచి మాజీమంత్రి, సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్‌ప్రసాద్, బరిలో ఉన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఈసారి ఈ సీటు బీఎస్పీకి దక్కగా, ఇక్కడి నుంచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. 1998లో ఇక్కడ కాంగ్రెస్ తరపున డా. మల్లు రవి గెలిచారు. 1999, 2004లో టీడీపీ తరపున మందా జగన్నాథం, 2009లో ఆయనే కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో ఈ సీటు నుంచి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య ఎంపీ అయ్యారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు విక్టరీ కొట్టారు.అనాదిగా ఈ నియోజక వర్గం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా దీనిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సీటు పరిధిలో లక్షకు పైగా మెజారిటీ సాధించటం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, 6 పథకాల ప్రభావం, కొత్తగా వస్తు?న్న ఉద్యోగాల నోటిఫికేషన్ల వల్ల తమ గెలుపు నల్లేరుపై నడకే అని ఆపార్టీ లీడర్లు అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి కావడం, కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ గ్రామస్థాయిలో మంచి పట్టు ఉండటం తమకు మంచి మెజారిటీని తెచ్చి పెట్టనున్నాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.మరోవైపు ఈ సీటును ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బంగారు లక్ష్మణ్ కుమార్తె శృతి సుమారు 1.30 లక్షల ఓట్లు సాధించారు. కానీ, ఆమెను పక్కనబెట్టిన పార్టీ అధిష్ఠానం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడైన భరత్ ప్రసాద్‌ను బరిలో దించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఆ పార్టీ ఓటర్ల మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ నాగర్ కర్నూలులో ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొని కొంత జోష్ తెచ్చే యత్నం చేశారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరున్న సీనియర్ నేత రాములుకున్న పరిచయాలు, అయోధ్య అంశం, మోదీ చరిష్మా తనకు కలసి వస్తాయని బీజేపీ అంచనా వేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టుకు అండగా నిలుస్తామని, శ్రీశైలానికి నల్లమల అభయారణ్యం నుంచి ఎలివేటెడ్కారిడార్, గద్వాల ? రాయచూర్ వయా మాచర్ల రైల్వే లైన్ నిర్మాణం, హార్టికల్చర్ వర్సిటీ వంటివి అమలు చేస్తామని ఆ పార్టీ ప్రజలకు హామీ ఇస్తోంది.బీఆర్ఎస్–బీఎస్పీ పొత్తులో భాగంగా ఈ సీటులో ఈసారి బీఎస్పీ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బరిలో నిలిచారు. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్కుమార్, కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిన ఈ నేతను ఓటర్లు ఏమేరకు రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. తనకు బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ ఓట్లు దక్కుతాయని ఆయన నమ్ముతున్నారు.

# సీఎం సవాల్ ను స్వీకరిస్తున్నా హరీష్ రావు

సంగారెడ్డి లో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు.హరీష్ రావు మాట్లాడుతూ సీఎం సవాల్ ని నేను స్వీకరిస్తున్నా. అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. ఎల్లుండి అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపం వద్దకి నేను వస్తా. ఆగస్ట్ 15 లోపు మీరు ఇచ్చిన అన్ని గ్యారెంటీలు అమలు చేస్తానని ప్రమాణం చెయ్యమని అన్నారు.

ఆగస్ట్ 15 లోపు పూర్తిగా రుణమాఫీ చెయ్యాలి. ఒకవేళ చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..మళ్ళీ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేయను. మీరు చెయ్యకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తారా. నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యం. గతంలో కొడంగల్ లో ఓడిపోతే సన్యాసం తీసుకుంటానని చెప్పి తోక ముడిచి మాట తప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ఆరు గ్యారెంటిలను డిసెంబర్ 9నాడు అమలు చేస్తాం అని మాటతప్పింది కాంగ్రెస్ పార్టీ. ఆరు గ్యారెంటీలను చట్టబద్ధత చేస్తానని చెప్పి మాట తప్పారు. మాట తప్పడం పూటకో పార్టీ మారడం మీ నైజం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే పార్టీ రద్దు చేసుకుంటావా అని తొండి మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియాగాంధీ తల్లిగా లేఖ రాశారు. 120 రోజులు దాటినా నీ గ్యారెంటీలు ఏమయ్యాయి అని మేము అడుగుతున్ననని అన్నారు.

మహాలక్ష్మి పథకంలో 2500 మహిళలకు ఎందుకు ఇవ్వలేదు. రైతులకు ఎకరానికి రైతు బంధు 15000 సహాయం ఇవ్వలేదు. ధాన్యానికి 500 బోనస్ ఏది..నిరుద్యోగులకు భృతి ఏదని ప్రశ్నించారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం

నెల్లూరు, ఏప్రిల్ 24 నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం ముసునూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీని ఓవర్ టేక్ చేయబోయి కారు వెనుక నుంచి ఢీకొన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు ఏలూరు జిల్లా కొయ్యలగూడేనికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. చెన్నైలో ఇమిటేషన్ గోల్డ్ కొనుగోలు చేసి తిరిగి కొయ్యలగూడెంకు వస్తుండగా తెల్లవారుజామున 3:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జు నుజ్జైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సాగర్ నుంచి నీటి తరలింపు
## తెలంగాణ అభ్యంతరం

నల్గొండ, ఏప్రిల్ 24 నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ నుంచి నాలుగు టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోవడంపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. కృష్ణా బోర్డుకు సమాచారం ఇవ్వకుండా తరలించడాన్ని తెలంగాణ ఆక్షేపించింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా.. కృష్ణా బోర్డు చైర్మన్ శివ్‌నందన్ కుమార్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది.టెయిల్‌పాండ్ గేట్లు ఎవత్తి దిగువన ఉన్న పులిచింతలకు ఈ రాష్ట్రం నీటిని విడుదల చేసుకుందని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. సాగర్ నుంచి ఆ రాష్ట్ర కోటా కింద విడుదల చేస్తున్న నీటి వాటా 5.5 టీఎంసీల్లో.. ఈ నాలుగు టీఎంసీల నీటిని మినహాయించాలని ఆయన కోరారు. దీనిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ నుంచి పరిమితికి మించి ఏపీ నీటిని తరలిస్తున్నట్టు తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీ తాగునీటి అవసరాలు కోసం బోర్డు చేసిన కేటాయింపులను మించి తరలిస్తోందని వెల్లడించారు. కృష్ణా బేసిన్ అవతలి అవసరాలకు నీటిని మళ్లిస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బోర్డు చైర్మన్ శివనందన్ స్పందిస్తూ.. తెలంగాణ కూడా కేటాయింపులు కన్నా అధికంగానే వినియోగించిందన్నారు.ఇటీవల రెండు టీఎంసీల జలాలను సాగర్ నుంచి తీసుకుందని ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం. తెలంగాణ ఫర్యాదుపై కృష్ణా బోర్డు కూడా స్పందించింది. దీనిపై సోమారం సాయంత్రం కృష్ణా బోర్డు ఏపీకి లేఖ రాసింది.

టెయిల్ పాండ్‌లో నిల్వ ఉంచిన నీటిని ఏపీ తరలించుకకోవడం సరైన చర్య కాదని ఆ లేఖలో పేర్కొన్నట్టు చెబుతున్నారు. బడ్జెట్ కేటాయింపులపై చర్చించేందుకు సోమవారం కృష్ణా బోర్డు ఉన్నతాధికారులు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైకోర్టులో కేసుల విచారణ ఉన్న నేపథ్యంలో ఈ సమావేశానికి తెలంగాణ హాజరుకాలేదు.

# రేవంత్ కులతత్వం తొలగించుకోవాలి
## మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్ రేవంత్ రెడ్డి కి కులతత్వం బాగా పెరిగింది అది వెంటనే తొలిగించుకోవాలి. ఇలానే ఉంటే భవిష్యత్తులో కాంగ్రెస్ అడ్రెస్ లేకుంటా పోతదని ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. కులపట్ల అభిమానం ఉండొచ్చు కానీ కులతత్వం ఉండొద్దు. కులతత్వ పోకడల వాళ్ళ తీసుకుంటున్న నిర్ణయాలు ద్వారా అన్ని వర్గాలకి దూరం అవుతున్నాడు. మొదటి రోజు నుంచి ఇంటలిజెన్స్ నుంచి మొదలుకొని అన్ని కీలక ఆఫీసర్ నియామకం లో రెడ్డి కులతత్వమే కనిపిస్తుంది. ఒక్క సింగల్ కాస్ట్ కి ఎంపీ , ఎమ్మెల్యే టికెట్ ఇప్పించారా ? అగ్రకులలలో బ్రాహ్మణా ,కమ్మ ,వెలమ వాళ్ళకి అవకాశాలు ఇచ్చారా. నా తరవాత సీఎం గా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అర్హులు అని రేవంత్ రెడ్డి అన్నారు .. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అర్హులు అని చెప్పాడు. బీసీ మంత్రి గా కొండా సురేఖ , గిరిజన మంత్రి గా సీతక్క , పొన్నం ప్రభాకర్ , దామోదర్ రాజనరసింహ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నువ్వే గెలిపించినట్టు అధిష్టానం నమ్మింది అందుకే సీఎం గా చేసారు. నీ వాళ్ళ కాంగ్రెస్ పార్టీ గెలిచింది అని హైకమాండ్ భ్రమలో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేస్ విచారణ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని సాంబ శివ రెడ్డి నే నియమించారు. రెడ్డియేతర ఆఫీసర్స్ పట్ల నమ్మకం లేదా ? నామినేషన్ కి ఒక్క రోజు గడువు ఉన్న ఇంకా ఖమ్మం , కరీంనగర్ , హైదరాబాద్ లో ఎందుకు ఏకాభిప్రాయం రాలేదు .. ఎస్సీ రిజర్వేషన్ స్థానంలో ఎలా ఏకాభిప్రాయం వచ్చిందని ప్రశ్నించారు.

# దిగొచ్చిన పతంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 పతంజలి ప్రకటనల వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. "బీనిఇనీనిటతిబితినీనిజీశ్రీశ్రీఎ జీజూనీశ్రీనీణతిబవ" పేరుతో పెద్ద పెద్ద ప్రకటనలు వేయించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. "ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం"సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలుఅంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్‌సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. "మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలి"

# దిగొచ్చిన పతంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 పతంజలి ప్రకటనల వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. "బీనిఇనీనిటతిబితినీనిజీశ్రీశ్రీఎ జీజూనీశ్రీనీణతిబవ" పేరుతో పెద్ద పెద్ద ప్రకటనలు వేయించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. "ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం"సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలుఅంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్‌సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. "మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలి"

# ముగిసిన రెండో విడత ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24లోక్‌సభ ఎన్నికలు 2024 కోసం రెండో దశ ఓటింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం నుంచి రెండో విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. దీని తర్వాత ఏప్రిల్ 26న 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ సీట్ల ఫలితాలు కూడా జూన్ 4న ఏకకాలంలో వెలువడనున్నాయి. ఓటింగ్ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.మరోవైపు మూడో విడత ఓటింగ్‌కు నామినేషన్ల ఉపసంహరణ తేదీ ముగియడంతో మొత్తం అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. మూడో దశలో మే 7న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 95 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

95 స్థానాల్లో 1351 మంది అభ్యర్థులు పోటీ

మూడో దశలో 95 నియోజకవర్గ స్థానాలకు మొత్తం 1,351 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మూడో విడత ఓటింగ్ కోసం మొత్తం 2,963 నామినేషన్ ఫారాలు సమర్పించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. వారి విచారణ తర్వాత 1,563 అర్హ్ళ మాత్రమే సరైనవని తేలింది. వీరిలో 212 మంది తమ పేర్లను ఉపసంహరించుకోగా, 1,351 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

రెండో దశలో ఏ రాష్ట్రంలో ఎన్ని స్థానాల్లో ఓటింగ్

రాష్ట్రం లోక్‌సభ స్థానాల సంఖ్య

అస్సాం 05
బీహార్ 05
ఛత్తీస్‌గఢ్ 03
జమ్మూ కాశ్మీర్ 01
కర్ణాటక 14
కేరళ 20
మధ్యప్రదేశ్ 06
మహారాష్ట్ర 08
రాజస్థాన్ 13
త్రిపుర 01
ఉత్తర ప్రదేశ్ 08
పశ్చిమ బెంగాల్ 03

రెండో దశలో ఏ రాష్ట్రంలోని ఏయే స్థానాల్లో పోలింగ్

త్రిపుర: త్రిపుర తూర్పు

జమ్మూ కాశ్మీర్: జమ్మూ లోక్‌సభ

పశ్చిమ బెంగాల్: డార్జిలింగ్, రాయ్‌గంజ్, బలూర్‌ఘాట్

అస్సాం: దర్రాంగ్–ఉదల్గురి, డిఫు, కరీంగంజ్, సిల్చార్, నాగావ్

బీహార్: కిషన్‌గంజ్, కతిహార్, పూర్నియా, భాగల్పూర్, బంకా

ఛత్తీస్‌గఢ్: రాజ్‌నంద్‌గావ్, మహాసముంద్, కంకేర్

మధ్యప్రదేశ్: తికమ్‌గఢ్, దామోహ్, ఖజురహో, సత్నా, రేవా, హోషంగాబాద్

మహారాష్ట్ర: బుల్దానా, అకోలా, అమరావతి, వార్ధా, యవత్మాల్–వాషిం, హింగోలి, నాందేడ్, పర్భాని.

ఉత్తరప్రదేశ్: అమ్రోహా, మీరట్, బాగ్‌పట్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, బులంద్‌షహర్, అలీఘర్, మధుర.

రాజస్థాన్: టోంక్–సవాయి మాధోపూర్, అజ్మీర్, పాలి, జోధ్‌పూర్, బార్మర్, జలోర్, ఉదయపూర్, బన్స్వారా, చిత్తోర్‌ఘర్, రాజ్‌సమంద్, భిల్వారా, కోట, ఝలావర్–బారా.

కర్ణాటక: ఉడిపి–చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, చిత్రదుర్గ, తుమకూరు, మాండ్య, మైసూర్, చామరాజనగర్, బెంగళూరు రూరల్, బెంగళూరు నార్త్, బెంగళూరు సెంట్రల్, బెంగళూరు సౌత్, చిక్కబల్లాపూర్, కోలార్.

కేరళ: కాసరగోడ్, కన్నూర్, వడకర, వాయనాడ్, కోజికోడ్, మలప్పురం, పొన్నాని, పాలక్కాడ్, అలత్తూర్, త్రిస్సూర్, చాలకుడి, ఎర్నాకులం, ఇడుక్కి, కొట్టాయం, అలప్పుజ, మావేలిక్కర, పతనంతిట్ట, కొల్లం, అట్టింగల్, తిరువనంతపురం.

# అశేష జన సంద్రోహం నడుమవైకాపా అభ్యర్థుల నామినేషన్

నందికొట్కూరు బుధవారం నాడు నందికొట్కూరు బ్రహ్మంగారి మఠం నుండి భారీ జన సందోహం మధ్య ర్యాలీగా పాత బస్టాండ్ పటేల్ సెంటర్ వరకు వైకాపా భారీ ర్యాలీ కొనసాగింది. శాప్ చైర్మన్ బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దార సుధీర్ ఇతర నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. తరువాత అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేసారు.సిద్దార్ద్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ఇంత భారీగా జన సందోహం తరలివచ్చినందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా రాబోయే రోజులు చాలా కీలకమైనవి ప్రతి ఒక్క నాయకుడు గ్రామాలలో జగనన్న చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు మండల స్థాయి నాయకులు.కార్యకర్తలు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలని అన్నారు.

## డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి నామినేషన్

డోన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి నామినేషన్ వేశారు, స్థానిక టిడిపి కార్యాలయం లో సర్వ మత లతో ప్రార్థన చేసుకొని ర్యాలీ గ బయలు దేరి డోన్ ఆర్ డి ఓ కార్యాలయం లో బి మహేశ్వర రెడ్డి నామినేషన్ ను అందజేశారు, ఈ కార్యక్రమం లో ఎంపీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, కోట్ల సుజాతమ్మ, మన్నే సుబ్బారెడ్డి,కే ఈ జయన్న,లక్ష్మి రెడ్డి,కొత్రికే ఫణిరాజ్,శ్రీనివాస్ భట్టు, ఆలా మోహన్ రెడ్డి, తదితరులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

### ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్

ఖమ్మం ఏప్రిల్ 24 ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి గౌతమ్ కు నామినేషన్ పత్రాలు అందించారు. మూడు సెట్ల నామినేషన్ పత్రాలను నామా నాగేశ్వరరావు దాఖలు చేశారు. నామా వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# సినిమా




## పెళ్లి చేసుకున్న టాలీవుడ్ హీరోయిన్..



టాలీవుడ్ హీరోయిన్ అపర్ణా దాస్ పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడు నటుడు దీపక్ పరమాతో కలిసి గుడిలో ఏడడుగులు వేసింది. పెళ్లికి ముందు హల్దీ వేడుక, సంగీత్ ఫంక్షన్ ఎంతో గ్రాండ్ గా చేసుకున్న ఈ జంట.. పెళ్లి మాత్రం సంప్రదాయ పద్ధతిలో వడకంచెరిలోని ఓ గుడిలో ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్ గా చేసుకున్నారు. వీరి వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. మలయాళీ ఇండస్ట్రీకి చెందిన అపర్ణా దాస్, దీపక్ పరమా కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. ఇటీవలే నిశ్చితార్థ వేడుక అనంతరం తమ ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన ఈ ప్రేమపక్షులు.. ఇప్పుడు పెళ్లి వేడుకతో ఒక్కటయ్యారు. అపర్ణా దాస్ తెలుగులో ఆదికేశవ చిత్రంలో నటించింది. యంగ్ హీరో వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించిన ఈలో అపర్ణా దాస్ కీలకపాత్రలో కనిపించింది. నాన్ ప్రకాశ్ తో మలయాళీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అపర్ణా దాస్. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించి అలరించింది. ఇక నటుడు దీపక్ పరమా మలర్వాడి అర్ట్స్ క్లబ్ తో రంగ ప్రవేశం చేసాడు. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించిన అతడు.. ఇటీవల బాక్సాఫీస్ సంచలనం మంజుమ్మెల్ బాయ్స్ తో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం హీరోగా వరశం పరి లో నటిస్తున్నాడు. దీపక్, అపర్ణా ఇద్దరు కలిసి మనోహరం లో నటించారు. అదే సమయంలో వీరిద్దరి లవ్ స్టోరీ స్టార్ట్ అయినట్లుగా తెలుస్తోంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఈరోజు (ఏప్రిల్ 24న) బుధవారం తెల్లవారుజామున గురువాయూర్ ఆలయంలో వీరి వివాహం అతి కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో జరిగింది.

## సందీప్ కిషన్ నయా సినిమా షురూ



సందీప్ కిషన్ నయా సినిమా షురూహీరో సందీప్ కిషన్ నటిస్తున్న తన 30వ చిత్రం కోసం 'ధమాకా' దర్శకుడు త్రినాధ రావు నక్కినతో చేతులు కలిపారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి వరుస హిట్‌లను అందించిన ప్రొడక్షన్ హౌస్ వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్ కోసం రంగం సిద్ధం చేస్తోంది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తుండగా, బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. మంగళవారం ఈ సినిమా గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు విజరు కనకమేడల కెమెరా స్విచాన్ చేయగా, దిల్ రాజు క్లాప్ కొట్టారు. అనిల్ సుంకర తొలి షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. త్రినాధరావు నక్కిన విజయవంతమైన ప్రయాణంలో భాగమైన రచయిత ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్ రైటర్‌గా పని చేస్తున్నారు. ఈ కొత్త సినిమా త్రినాధరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది.

## భిన్న ఎమోషనల్ థ్రిల్లర్




భిన్న ఎమోషనల్ థ్రిల్లర్మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజరు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం'. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజరు నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను మంగళవారం మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను మే 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. అనౌన్స్ మెంట్ నుంచి ఈ సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్‌తో పాటు హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేసిన 'అనగా అనగా..' లిరికల్ సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన కథా కథనాలతో ఓ డిఫరెంట్ మూవీ చూసిన ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా ప్రేక్షకులకు ఇవ్వబోతోంది. ఈ చిత్ర విజయంపై మేకర్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు. లక్ష్మణ్ మీసాల, బోడెపల్లి అభిషేక్, సురభి ప్రభావతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ - ఆదిత్య తివారీ, ప్రీతమ్ గాయత్రి, సినిమాటోగ్రఫీ - దేవ్ దీప్ గాంధీ కుందు, మ్యూజిక్ - సింజిత్ యెర్రమిల్లి, డైలాగ్స్ - సందీప్ అంగిడి, సౌండ్ - మాణిక ప్రభు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - వినరు రెడ్డి మామిడి.

## అపార్థం చేసుకున్నాం..



రాణీ ముఖర్జీ, కాజోల్ బాలీవుడ్ ఇద్దరి మధ్య బంధుత్వం ఉన్న సంగతి తెలిసిందే. వరుసకు వీరిద్దరు అక్కా-చెల్లెలు అవుతారు. ఇప్పుడంటే కాజోల్, రాణీముఖర్జీ చాలా క్లోజ్‌గా ఉంటున్నారు కానీ..కొన్నాళ్ల క్రితం వీరిద్దరి మధ్య మాటల్లేవు. కలిసి ఒకే సినిమాలో(కరణ్ జోహార్ మొదటి చిత్రం 'కుచ్ కుచ్ హోతా హై') నటించినా మాట్లాడుకోలేదట. దానికి గల కారణాన్ని తాజాగా రాణీ ముఖర్జీ వెల్లడించింది. అపార్థం చేసుకోవడం వల్లే తాము కొన్నాళ్ల పాటు దూరంగా ఉన్నామని చెప్పింది. 'ప్రతి ఫ్యామిలీలోనూ గొడవలు సహజం. విభేదాలకు ఏదో ఒక కారణం ఉంటుంది. కానీ కొన్ని సందర్భాల్లో ఎలాంటి కారణం లేకుండానే విడిపోతారు. అలాంటిదే మా(కాజోల్, రాణీ ముఖర్జీ) ఫ్యామిలీలో జరిగింది. మా ఇరు కుటుంబాలు విడిపోవడానికి కారణమే లేదు. అపార్థం చేసుకోవడం వల్లే మేము కొన్నాళ్ల పాటు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు మా రెండు కుటుంబాలు కలిశాయి. ఏదో ఒక సందర్భంలో అందరం కలుస్తూనే ఉంటాం' అని రాణీ ముఖర్జీ చెప్పుకొచ్చింది. కాజోల్ కంటే ఆమె చెల్లి తనిషా ముఖర్జీ తనకు బాగా క్లోజ్ అని రాణీ ముఖర్జీ గతంలో చెప్పింది. 'చిన్నప్పుడు అందరం కలిసే ఆడుకునేవాళ్లం. తనిషా, నేను ఒక జట్టు అయితే.. మా సోదరుడు, కాజోల్ మరో గ్యాంగ్. మా సీక్రెట్స్ ఏవి వారితో షేర్ చేసుకునే వాళ్లం కాదు. కాజోల్ మాత్రం ఎక్కువగా మా సోదరులతోనే ఉండేది.


## సీతా కళ్యాణ వైభోగమే హిట్ ఖాయం



సీతా కళ్యాణ వైభోగమే హిట్ ఖాయంసుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో, హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఈనెల 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చిత్ర బృందం నిర్వహించిన ప్రీ-రిలీజ్‌కు యాటా సత్యనారాయణ, విజరు కనకమేడల, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, నటుడు రమణారెడ్డి, నీరూస్ ప్రతినిధి హసీం తదితరులు అతిథులుగా విచ్చేసి, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.


సుమన్ తేజ్ మాట్లాడుతూ, 'మా లాంటి కొత్త వాళ్లను ఎంకరేజ్ చేస్తున్న మా నిర్మాత యుగంధర్‌కి థ్యాంక్స్. మా దర్శకుడు సతీష్ మంచి పాత్ర ఇచ్చారు. నీరూస్ ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ రోజు ఇక్కడి వరకు సినిమా వచ్చింది. ప్రేక్షకులు మా సినిమాను చూసి ఆదరించండి' అని అన్నారు.'సీతలాంటి పాత్ర నా కెరీర్ ప్రారంభంలోనే రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. నా మీద ప్రేమ కురిపిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్' అని గరిమ చౌహాన్ చెప్పారు. నిర్మాత రాచాల యుగంధర్ మాట్లాడుతూ, 'ఏ మాత్రం రెమ్యూనరేషన్ ఆశించకుండా పని చేసిన చరణ్ అర్జున్‌కు థ్యాంక్స్. డైరెక్టర్ సతీష్ సినిమా కోసం ఎంత దూరమైనా వెళ్తుంటాడు. సుమన్, గరిమ, గగన్ విహారి అందరూ అద్భుతంగా నటించారు. ఎన్ని కష్టాలు వచ్చినా రవన్న వల్లే ఈ సినిమా ముందుకు సాగింది' అని తెలిపారు. గగన్ విహారి మాట్లాడుతూ,'సీతమ్మ తల్లి పడ్డ కష్టాలు మనకు పూర్తిగా తెలియవు. ఈ చిత్రంలో నాలాంటి రావణ పాత్రతో సీత ఎలాంటి కష్టాలు పడిందో చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర' అని తెలిపారు. ఎలా బతకాలో రామాయణం చెబుతుంది. రాముడు మామూలు మనిషి. కానీ దేవుడు అయ్యాడు. సీత ప్రేమ కోసం యుద్ధం చేయడం, రావణ సంహారం తరువాత దేవుడయ్యాడు.. ఈ ప్రేమ కథను తీయాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా తీశాను. ఆడపిల్ల పుడితే అదృష్టమని అంతా అనుకుంటాం. కానీ ఆడపిల్లకు సరైన కేరాఫ్ అడ్రస్ ఉండదు. మహిళలు ఎదుర్కొనే సమస్యలను ఎమోషనల్ జర్నీగా చూపించాను. సందేశాత్మక చిత్రమని ప్రేక్షకులను బోర్ కొట్టించం.

## రూ. 50 లక్షలు విరాళం ప్రకటించిన హీరో శివకార్తికేయన్



తమిళ ప్రముఖ హీరో శివకార్తికేయన్ రూ.50 లక్షలు విరాళం అందించారు. 'సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' భవన నిర్మాణం కోసం ఈ మొత్తాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నడిగర్ సంఘం నుంచి శివకార్తికేయన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక లేఖ రాశారు. నడిగర్ భవన నిర్మాణ కోసం ఇప్పటికే కోలీవుడ్ టాప్ హీరోలు తమ వంతుగా సాయం చేస్తూనే ఉన్నారు. 'సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్'కు జనరల్? సెక్రటరీగా కొనసాగుతున్న హీరో విశాల్.. భవన నిర్మాణం కోసం విరాళాలు సేకరించే పనిలో గత కొన్ని నెలలుగా ఉన్నారు. ఆయన పిలుపుతో కమల్ హాసన్,విజయ్,సూర్య,కార్తీ వంటి స్టార? హీరోలు తమ వంతుగా సాయం అందించారు. తాజాగా శివకార్తికేయన్ కూడా రూ. 50 లక్షలు విరాళం అందించారు. ఇప్పటికే రూ.40 కోట్లతో నిర్మాణ పనులు పూర్తి కాగా, నిర్మాణ పనులకు మరో రూ.25 కోట్లు అవసరం ఏర్పడటంతో నటీనటుల సంఘం తరపున బ్యాంకు రుణం ఇప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే రూ.12.5 కోట్లు డిపాజిట్ చేస్తే రూ.30 కోట్ల రుణం ఇచ్చేందుకు బ్యాంకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అందుకు సరిపడ మొత్తాన్ని ఏర్పాటు చేసే పనిలో విశాలు ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం నడిగర? సంఘం అధ్యక్షుడిగా నాజర్?, ఉపాధ్యక్షుడిగా పూచి మురుగన్?, జనరల్? సెక్రటరీగా విశాల్?, ట్రెజరర్‌గా హీరో కార్తీ కొనసాగుతున్నారు.

## మళ్ళీ ఆయనే గెలుస్తారు



దేశంలో ఎన్నికల పోరు జోరుగా సాగుతున్న తరుణంలో సీనియర్ నేతలు సైతం నువ్వా.. నేనా అన్నట్లు తలపడుతున్నారు. ఈ సమయంలో ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి మళ్ళీ 'శశిథరూర్' విజయం సాధిస్తారని అన్నారు. జరగబోయే 2024 లోక్‌సభ ఎన్నికలో శశిథరూర్ మళ్ళీ విజయం సాధిస్తారని నటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. తిరువనంతపురం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ నుంచి చాలా అందుకుంది. కాబట్టి మళ్ళీ ఆయనే గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. శశి థరూర్ నా స్నేహితుడు, గొప్ప నాయకుడు. అందుకే అతని అండగా నిలబడటానికి నేను వచ్చానని ప్రకాష్ రాజ్ అన్నారు. ప్రస్తుతం ఈయన (శశి థరూర్) కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌లను ఎదుర్కొని పోటీకి నిలబడుతున్నారని అన్నారు. 2009 నుంచి గెలుస్తున్న శశి థరూర్‌కు వ్యతిరేకంగా బీజేపీ బలమైన నాయకున్ని బరిలోకి దింపింది. కాబట్టి ఈ సారి జరగబోయే ఎన్నికలు మరింత ఆసక్తికరంగా ఉంటాయి. 20 ఎంపీ స్థానాలకు కేరళ రాష్ట్రంలో 2019లో 19 స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకోగా.. ఒక స్థానంలో సీపీఎం గెలుపొందింది. బీజేపీ విఫలమైంది. 2016లో ఒక్కసారి మాత్రమే బీజేపీ నెమోమ్ అసెంబ్లీ స్థానంలో గెలిచింది. అయితే ఇప్పటివరకు బీజేపీ ఎంపీ స్థానాన్ని గెలుచుకోలేదు. కాగా కేరళలోని మొత్తం 20 లోక్‌సభ నియోజకవర్గాలకు ఏప్రిల్ 26న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది.

## 'శ్రీకాంత్' కోసం ఆమిర్ గీతం

మరికొద్ది రోజుల్లో 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించడానికి సిద్ధమవుతున్నాడు బాలీవుడ్ కథానాయకుడు రాజ్‌కుమార్ రావ్. తుషార్ హీరానందాని తెరకెక్కిస్తున్నారు.ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలోని 'పాపా కహ్తే హై..' అంటూ సాగే గీతాన్ని అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ విడుదల చేశారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'ఖయామత్ సే ఖయామత్ తక్' అనే చిత్రంలోని ఈ పాటను రీమేక్ చేసి 'పాపా కహ్తే హై 2.0' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో శ్రీకాంత్ చిన్ననాటి నుంచే ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడో చూపిస్తూ సాగుతున్న ఈ గీతం సినీప్రియుల్ని ఆకట్టుకుంటోంది.ఈ సందర్భంగా ఆమిర్ ఖాన్ ఆనాటి సంగతులను గుర్తు చేసుకుంటూ.."నా జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రంలోని గీతమిది. ఈ ప్రాజెక్టు తొలినాళ్లలో మేమంతా ఇండస్ట్రీకి కొత్తవాళ్లం. నేను, దర్శకుడు మన్సూర్ ఎప్పుడూ ఈ సినిమా చూసిన కేవలం లోపాలను మాత్రమే వెతికేవాళ్లం. ఇంకా మెరుగ్గా సన్నివేశాల్ని ఎలా తీర్చిదిద్దాలి అనే చర్చ జరిగేది. ప్రేక్షకులు దీన్ని ఎలా స్వీకరిస్తారోనని భయంగా ఉండేది. కానీ.. మర్చిపోలేని బహుమతి ఇస్తుందని ఊహించలేదు. నా జీవితంలో ఎప్పటికీ ఒక మైలు రాయిలాంటి చిత్రం 'ఖయామత్ సే ఖయామత్ తక్'" అని చెప్పుకొచ్చారు.



# క్రీడలు



## రోహిత్ తర్వాత హార్దిక్ కాదు.. కెప్టెన్ అతనేనట?



భారత జట్టుకు రోహిత్ శర్మ తర్వాత కెప్టెన్ ఎవరు.. గత కొంతకాలం నుంచి ఇండియన్ క్రికెట్లో ఇదే విషయంపై చర్చ జరుగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. ఒకప్పుడు రిషబ్ పంత్ శ్రేయస్ అయ్యర్ లాంటి ప్లేయర్లు ఇక రోహిత్ తర్వాత కెప్టెన్లు అయ్యే ఛాన్స్ ఉంది అంటూ వార్తలు వచ్చాయి.కానీ ఆ తర్వాత ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా సక్సెస్ కావడంతో అందరినీ వెనక్కినట్టే అతను కెప్టెన్సీ రేసులోకి ముందుకు వచ్చేసాడు.అయితే ఆ తర్వాత కాలంలో రోహిత్ శర్మ టి20 ఫార్మాట్ కు విశ్రాంతి తీసుకున్నప్పుడల్లా హార్దిక్ పాండ్యానే జట్టును ముందుకు నడిపిస్తూ వచ్చాడు అన్న విషయం తెలిసిందే. దీంతో రోహిత్ తర్వాత కెప్టెన్ ఎవరు అంటే హార్దిక్ పాండ్యానే అందరూ ఫిక్స్ అయిపోయారు. అయితే కొన్నాళ్లపాటు టీం ఇండియా ఫ్యూచర్ కెప్టెన్సీ రేసులో అటు శుభమన్ గిల్ పేరు కూడా వినిపించింది. ఇండియన్ క్రికెట్ లో యువరాజుగా పేరు సంపాదించుకున్న గిల్ తన ఆట తీరుతో ఆకట్టుకున్నాడు. అయితే ఇక ఇప్పుడు హార్దిక్ పాండ్యా వెళ్లిపోయిన తర్వాత గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన గిల్ అదరగొడుతున్నాడు. దీంతో కెప్టెన్సీ రేసులో ఇక అతని పేరు మళ్లీ వినిపించడం మొదలుపెట్టింది. ఇదే విషయం గురించి టీమిండియా మాజీ ఆటగాడు సురేష్ రైనా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు రోహిత్ శర్మ తర్వాత శుభమన్ గిల్ కెప్టెన్ కావచ్చు అంటూ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో గుజరాత్ జట్టుకు గిల్ సారథ్యం భాగిస్తున్నాడు. రోహిత్తో కలిసి ఈ యంగ్ ఓపెనర్ భారత్ జట్టుకు అద్భుతమైన ఆరంభాలు కూడా ఇస్తున్నాడు. ఇక రానున్న రోజుల్లో ఇక రోహిత్ శర్మ రిటర్మెంట్ ప్రకటించిన తర్వాత టీమ్ ఇండియాకు గిల్ కెప్టెన్ గా మారే అవకాశం ఉంది అంటూ సురేష్ రైనా అభిప్రాయపడ్డాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కి బిగ్ షాక్..



ప్రస్తుతం ఇండియా లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ హడావిడి కొనసాగుతోంది. ఇక ఎక్కడ చూసినా కూడా క్రికెట్ ప్రేక్షకులందరూ కూడా మ్యాచ్ చూస్తూ తెగ ఎంటర్టైన్మెంట్ పొందుతూ ఉన్నారు.ఒకరకంగా చెప్పాలంటే ఇండియా మొత్తం క్రికెట్ పండుగ జరుగుతుంది అని చెప్పాలి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు టీవీలకు అతుక్కు పోయి క్రికెట్ మ్యాచ్లను వీక్షిస్తూ ఉన్నారు. ఇంకొంత మంది ఇది నేరుగా స్టేడియం కు వెళ్లి మ్యాచ్ వీక్షించడానికి ఆసక్తిని కనపరుస్తూ ఉన్నారు అని చెప్పాలి.ఎట్టి పరిస్థితుల్లో టైటిల్ గెలవాలి అనే లక్ష్యం తో అటు తెగ కష్టపడి పోతున్నాయి అన్ని టీమ్స్ అన్న విషయం తెలిసిందే. అయితే ఇక ఇలా టైటిల్ గెలిచేందుకు తీవ్రంగా కష్టపడుతున్న కొన్ని టీమ్స్ కి మాత్రం ఊహించని ఎదురు దెబ్బలు తగులుతున్నాయ్. ఎందుకంటే జట్టులో ఉన్న కీలక ఆటగాళ్లు గాయం బారిన పడుతూ చివరికి జట్టుకు దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇంకొన్ని టీమ్స్ కి ఇక వ్యక్తిగత కారణాలతో ప్లేయర్లు ఇక జట్టుకు దూరమవుతున్నారు అని చెప్పాలి. ఇలా కీలకమైన ప్లేయర్లు జట్టుకు దూరమవుతున్న నేపథ్యం లో ఆయా టీమ్స్ యొక్క వ్యూహాలు తారుమారు అవుతూ ఉన్నాయి. అయితే ఇప్పటికే అడపాదడప విజయాలు సాధిస్తూ పరవాలేదు అనిపిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకి ఇప్పుడు మరో బిగ్ షాక్ తగిలింది. ఏకంగా ఆ టీం స్టార్ ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ ఐపీఎల్ 17వ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. తొడ కండరాల గాయానికి చికిత్స కోసం అతను కొన్ని రోజుల క్రితం ఆస్ట్రేలియా కు వెళ్లారు. అయితే గాయం నుంచి పూర్తిగా కోలుకోక పోవడంతో ఇక ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. కాగా ఈనెల మూడవ తేదీన కోల్కతాతో జరిగిన మ్యాచ్లో చివరి సారిగా ఐపీఎల్ ఆడాడు మిచెల్ మార్ష్.

## చరిత్ర సృష్టించిన చాహల్..



టీమిండియా స్టార్ ప్లేయర్ యుజువేంద్ర చాహల్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే దశాబ్ద కాలం నుంచి టీం ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఆటగాడు ఎప్పుడు జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతూ ఉంటాడు.అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంటూ ఉంటాడు. మరి ముఖ్యంగా ఎంతో మంది క్రికెట్ విశ్లేషకులు చాహల్ ను తెలివైన బౌలర్ అని కూడా అభివర్ణిస్తూ ఉంటారు. ఎందుకంటే ఏ బ్యాట్స్మెన్కు ఎక్కడ బంతి వేస్తే వికెట్ దక్కుతుంది అనే విషయం అతనికి బాగా తెలుసు.సిక్సర్లు ఫోర్లతో చలరేగిపోతున్న బ్యాట్స్మెన్లను సైతం ఇక అద్భుతమైన బంతులతో పెవిలియన్ పంపించగల సత్తా చాహల్ సొంతం అని చెప్పాలి. అయితే గతంలో ఐపీఎల్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు తరపున కొనసాగిన చాహల్ ఇక ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే ఇక ఇప్పుడు రాజస్థాన్ జట్టు విజయాలలో కీలకపాత్ర వహిస్తూ ఉన్నాడు అని చెప్పాలి. కాగా చాహల్ ను గత కొన్ని మ్యాచ్ల నుంచి ఒక అరుదైన రికార్డు ఊరిస్తుంది. అదే ఐపీఎల్లో 200 వికెట్ల మార్క్. ఇప్పటివరకు ఏ ఒక్క బౌలర్ కూడా ఐపీఎల్ హిస్టరీలో 200 వికెట్లు తీయలేదు. కానీ చాహల్ మాత్రం ఇటీవల ఈ అరుదైన రికార్డును సృష్టించాడు. 200 వికెట్లు తీసిన తొలి బౌలర్గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ తో జరుగుతున్న మ్యాచ్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 153 మ్యాచ్లు ఆడిన చాహల్ ఇలా 200 వికెట్స్ మైలురాయిణి అందుకోవడం గమనార్హం. అయితే గతంలో ఆర్సిబి తరఫున మాత్రమే కాదు ముంబై ఇండియన్స్ తరఫున కూడా ప్రాతినిధ్యం వహించాడు. ఇకపోతే చాహల్ ప్రాతినిత్యం వహిస్తున్న రాజస్థాన్ రాయల్స్ జట్టు ఎంత అద్భుతంగా రాణిస్తున్న ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్లలో ఏడింటిలో విజయం సాధించింది.

## చెపాక్‌లో చెన్నైకు చెక్

## గైక్వాడ్ సెంచరీ వృథా




చెన్నై: చెపాక్ స్టేడియంలో ఎదురులేని చెన్నైకు లక్నో జట్టు చెక్ పెట్టింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో బ్యాటర్ మార్కస్ స్టొయినీస్(124నాటౌట్‌బీ 63బంతుల్లో 13ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటిచేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు కెప్టెన్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అజేయ శతకానికి తోడు.. శివమ్ దూబే అర్ధసెంచరీలతో మెరవడంతో సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ 210పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో ఓపెనర్లు డికాక్(0), కెఎల్ రాహుల్(16) నిరాశపరిచినా.. స్టొయినీస్ (124నాటౌట్) అజేయ శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. చివర్లో పూరణ్ (34), హుడా(17నాటౌట్) స్టొయినీస్‌కు సహకరించారు. దీంతో లక్నో జట్టు 19.3ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 213పరుగులు చేసి సంచలన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది. తొలుత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(108నాటౌట్)సెంచరీతో చెలరేగగా.. సిక్సర్ల శివం దూబే(66) తన తరహాలో రెచ్చిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు టాపార్డర్ విఫలమైనా.. గైక్వాడ్ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రవీంద్ర జడేజా(16)తో మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించిన గైక్వాడ్.. దూబే కలిసి చెన్నై స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సీజన్‌లో ఓపెనింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న చెన్నైకి లక్నో పేసర్ హెన్రీ ఆదిలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ఆఖరి బంతికి అజింక్యా రహానే(1)ను ఔట్ చేశాడు. 4పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన చెన్నై.. డారిల్ మిచెల్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అయితే.. మొహ్సిన్ ఖాన్ ఓవర్‌లో జడేజా స్లో డెలివరీని అంచనా వేయలేక వికెట్ పారుసుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే అండతో గైక్వాడ్ మరింత చెలరేగి ఆడాడు. వీళ్లిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో చెన్నై స్కోర్ 150 దాటింది. యశ్ ఠాకూర్ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ బాదిన రుతురాజ్ ఐపీఎల్ రెండో సెంచరీని పూర్తి చేసుకు న్నాడు. ఇక మొహ్సిన్ ఖాన్ వేసిన 19వ ఓవర్లో దూబే సిక్సర్‌తో అర్ధసెం చరీని పూర్తి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ నాల్గో వికెట్‌కు 104 పరుగులు జోడించడంతో చెన్నై జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి 4వికెట్లు నష్టపోయి 210పరు గుల భారీస్కోర్ నమోదు చేసిం ది. లక్నో బౌలర్లు హెన్రీ, మొహి సిన్ ఖాన్, యశ్ ఠాకూర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

## గవాస్కర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్?



ప్రస్తుతం ఇండియాలో ప్రేక్షకులందరికీ కూడా అదిరిపోయే ఎంటర్టైన్మెంట్ పంచుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ భారీ స్కోర్లకు వేదికగా మారిపోయింది అన్న విషయం తెలిసిందే. మునుపన్నడు లేని విధంగా ఈసారి బ్యాట్స్మెన్లు ఇక వీర విధ్వంసం సృష్టిస్తున్నారు. సిక్సర్లు ఫోర్లతో చెదిరేగిపోతూ బౌలర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఎందుకు బౌలర్ అయ్యామా అని ప్రతి ఒక్క ఆటగాడు భయపడి, బాధపడే విధంగా ఇక బ్యాట్స్మెన్ల విధ్వంసం కొనసాగుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంటున్న నేపథ్యంలో ప్రతి మ్యాచ్లో కూడా 200 కు పైగా స్కోర్ నమోదు అవుతూ ఉంది అని చెప్పాలి. అయితే ఒక జట్టు భారీ స్కోరు నమోదు చేస్తుంది అనుకునే లోపే ఇక మరో టీం కూడా అదే రీతిలో 200కు పైగా పరుగులు చేస్తూ ఉండటం గమనార్హం. ఒకప్పుడు ఒక జట్టు 200కు పైగా స్కోర్ చేసిందంటే అదే గొప్ప అనుకునే విధంగా ఉండేది పరిస్థితి. కానీ ఇప్పుడు 2024 ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోను 250 ప్లస్ స్కోర్లు నమోదు అవుతూ ఉన్నాయి. బ్యాట్స్మెన్ ల బాదుడికి అడ్డు అదుపు అనేది లేకుండా పోయింది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇదే విషయంపై భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రతి గ్రౌండ్ లో బౌండరీ లైన్ల పరిధిని పెంచాలి. ఈడెన్ గార్డెన్స్ లో సిక్సర్ కు క్యాచ్ కు తేడా లేదు. రెండు మూడు మీటర్ల వరకు బౌండరీ పరిధి పెంచాలి. లేదంటే బౌలర్లు ఇబ్బంది పడతారు. ప్రతి మ్యాచ్ లో బౌలర్లు బ్యాట్స్మెన్ ల మధ్య హోరా హోరి పోరు జరిగితేనే మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతిసారి బ్యాట్స్మెన్ లదే పైచేయి అయితే మ్యాచ్ బోర్ కొడుతుంది అంటూ చెప్పుకొచ్చాడు సునీల్ గావాస్కర్.

## 'టీ20 ప్రపంచకప్‌లో బరిలోకి దిగే టీమిండియా ఇదే..



ఇర్ఫాన్ పఠాన్ రాబోయే టీ20 ప్రపంచ కప్ కోసం టీమిండియా 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేశాడు. అతను తన జట్టులో చాలా మంది దిగ్గజ క్రికెటర్లకు చోటు కల్పించాడు.అయితే కొంతమంది ఆటగాళ్లకు మార్గం చూపించాడు. ఈ లిస్టులో సంజూ శాంసన్, కేఎల్ రాహుల్‌కు మొండిచేయి చూపించాడు. వీరిని ఇర్ఫాన్ పఠాన్ తన ၁20 ప్రపంచ కప్ జట్టులో చేర్చులేదు.ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా, ఇర్ఫాన్ పఠాన్ తన జట్టులో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేసుకున్నాడు. ఐపీఎల్‌కు ముందు కూడా యశస్వి జైస్వాల్ భారత జట్టు తరఫున రాణిస్తున్నాడని, అందుకే అతని ఎంపిక అవసరమని చెప్పాడు. అదే సమయంలో, అతను విరాట్ కోహ్లీని మూడో నంబర్‌లో బ్యాటింగ్ చేయడానికి ఉంచాడు. ఇర్ఫాన్ పఠాన్ తన జట్టులో సూర్యకుమార్ యాదవ్‌ను నాలుగో స్థానంలో, రిషబ్ పంత్‌ను ఐదవ స్థానంలో ఎంచుకున్నాడు. దీంతో పాటు రింకూ సింగ్‌ను కూడా ఇర్ఫాన్ పఠాన్ ఎంపిక చేసుకున్నాడు. ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఎంపికయ్యారు. ఇర్ఫాన్ పఠాన్ తన జట్టులో ముగ్గురు స్పిన్నర్లను ఎంపిక చేసుకున్నాడు. రవీంద్ర జడేజాతో పాటు యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్‌లను ఎంపిక చేశాడు. చాహల్, కుల్దీప్ ఇద్దరూ ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన చేశారు. ఇర్ఫాన్ పఠాన్ ఫాస్ట్ బౌలర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌లను ఎంపిక చేశాడు. కాగా బ్యాకప్ ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ కూడా ఎంపికయ్యాడు.

# UNIQUE SMCS అనే సంస్థ ఏజెంట్ల పై కేసు నమోదు.



రాజన్న సిరిసిల్ల జిల్లా,
24 ఏప్రిల్ 20 24 ,
ప్రజాబలం ప్రతినిధి,
డిపాజిట్ దారులకు సకాలంలో డబ్బులు చెల్లించనందుకు UNIQUE SMCS అనే సంస్థ ఏజెంట్ల పై కేసు నమోదు.
%ఖచీ×ఞఖజు ఞవీజూ% అనే సంస్థ నందు డబ్బులు కూడపెట్టుకొని నష్టపోయిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయండి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,
జిల్లా పరిధిలో సిరిసిల్ల పట్టణం నందు గల UNIQUE SMCS అనే సంస్థలో విడతలు వారిగా డబ్బుల కట్టి టర్మ్ ముగిసిన తరువాత డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న %ఖచీ×ఞఖజు ఞవీజూ% అనే సంస్థకు చెందిన ఇద్దరు ఏజెంట్ల పై ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని,%ఖచీ×ఞఖజు ఞవీజూ% అనే సంస్థలో డబ్బులు కూడా పెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్ లలో త్వరగా పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు.
ఈ మెరకు బుధవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....
ఎల్లారెడ్డిపేట్ మాండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సునీల్ అనే వ్యక్తి %ఖచీ×ఞఖజు ఞవీజూ% సిరిసిల్ల లో గల అనే ఓ సంస్థకు ఏజెంటుగా పనిచేస్తూ వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కు లక్ష్మి భర్త నర్సింగం దగ్గర నెలకు రెండు వేల రూపాయల చొప్పున 49 నెలలు చెల్లిస్తే మీకు కిస్తీలు అయి పోయిన తరువాత రెండు సంవత్సరాలు పూర్తి కాగానే మీకు మీరు చెల్లించిన దానికి అదనంగా డబ్బులు వస్తాయి అని నమ్మబలికినాడు.అదే గ్రామానికి చెందిన మరో మహిళ పొన్నం సరితను కూడా ఏజెంటుగా పెట్టుకుని అతను మాకు చెప్పినట్లే వెంకటాపూర్ గ్రామంతో పాటు అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని సుమారు 800 ల మందికి పైగా సభ్యులకు నచ్చజెప్పి ఈ సంస్థ లో చేర్పించారు. జక్కుల లక్ష్మీ పాలసీ టర్మ్ తేది: 26-02-2024 తో ముగియగా తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వుమని సునీల్ ని అడుగగా అందుకు అతను స్పందించకపోగా నాకు ఏమీ తెలియదు కంపనీ వారికే సంబంధం ఉంటది, నేను కేవలం ఏజెంటుగా పని చేసాను మీరు సిరిసిల్లలోని ఆఫీసుకు వెళ్లి అడగండి అని చెప్పగా వారు సిరిసిల్ల లోని ఆఫీస్ కి వచ్చి అడుగగా అతను మీ ఏజెంటుకు సంబంధం ఉంటుంది మాకు ఏమీ తెలియదు అంటూ వారు మమ్ములను బెదిరించి పంపించాగా,సునీల్ మరియు సరితా డబ్బులు వస్తాయి అని నమ్మబలికి మాతో నెలనెల డబ్బులు కట్టించుకొని టైం అయిపోయినా కానీ మాకు డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతూ మమ్ములను మోసం చేసారని ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వీరిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.
ప్రజలకు విజ్ఞప్తి UNIQUE SMCS అనే సంస్థలో డబ్బులు కూడపెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్ లో త్వరగా పిర్యాదు చేయాలని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని,ప్రజలు తమ భవిష్యత్ అవసరాల కోసం అనుమతి లేని చిట్ ఫండ్ సంస్థలను నమ్మి, డబ్బులు కూడపెట్టుకుంటారని అవసరానికి వారికి డబ్బులు ఇవ్వకుండా పరిమితులను ఉల్లంఘించిన లేదా గ్రూపు సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించక ఇబ్బందులకు గురి చేసే సంస్థల యాజమాన్యాలకు కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.

# మానాల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



రాజన్న సిరిసిల్ల జిల్లా.
24 ఏప్రిల్ 2024 ,
ప్రజాబలం ప్రతినిధి
సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహనాల తనిఖీ చేయాలి.
ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నుండి జిల్లాలో 65,99,900-/ రూపాయల నగదు స్వాధీనం.
మానాల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,
లోక్ సభ ఎన్నికల సందర్భంగా రుద్రాంగి పోలీస్ స్టేషన్ మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈ రోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు జిల్లాలో 65,99,900-/ రూపాయలు స్వాధీనం చేసుకోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుఎస్పీ , వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్ ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు..

# వైసిపి అభ్యర్థి నామినేషన్

నంద్యాల నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి దాదాపు ఆరు వేల మందికి పైగా వైసిపి అభిమానులు,సిద్ధార్థ రెడ్డి అభిమానులు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు.ముందుగా నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి డాక్టర్ సుధీర్ ధార ర్యాలీగా శాంతి టాకీస్ మీదుగా పటేల్ సెంటర్కు చేరుకున్నారు.పటేల్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సుధీర్ మాట్లాడుతూ నా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ఈ జన సముద్రానికి కారణం ఒకరు జగన్మోహన్ రెడ్డి అయితే మరొకరు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అని అన్నారు. నేను ఎప్పటికీ మీ వాడినే అని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయాంలో జరగాల్సిన అభివృద్ధి జరిగిందని గత సభలలో పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడుతున్నామని ఇప్పుడు కేవలం ప్రతిపక్షాల మీద వారు చేస్తున్న కుట్ర మీద మాత్రమే మాట్లాడుకుందాం అని అన్నారు. టిడిపి నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మారని పార్టీ లేదని విమర్శించని నాయకుడు లేడని సొంత టీడీపీ నేతలు గతంలో నానా రకాలుగా, విచిత్ర పదజాలంతో విమర్శించిన రోజులు మరిచిపోయారా, స్థానిక టిడిపి నాయకులైన గౌరు వెంకట రెడ్డి, గౌరు చరిత లను ఎన్ని రకాలుగా దూషించారో మీ అందరికీ తెలుసు అని నేను చెప్పాల్సిన పనిలేదని అన్నారు అలాంటిది ఇప్పుడు వాళ్ళందరూ కలిసి వైసిపిని విమర్శిస్తున్నారని అన్నారు.

# జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తీ

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 24: మల్కాజ్గిరి - 07 పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు వ్యయ, జనరల్ , పోలీస్ పరిశీలకులుగా ఎన్నికల కమిషన్ నియమించిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ఐ ఆర్ ఎస్ , ధృవ్ భోళా, ఐ ఏ అండ్ ఏ ఎస్, జనరల్ అబ్జర్వర్ గా డాక్టర్ శ్రీ ఎం ఎస్.ప్రియాంక శుక్లా ఐఏఎస్, పోలీస్ ఆబ్జర్వర్ గా డాక్టర్ శ్రీ.రామేశ్వర్ సింగ్, %ళ్రూ%లు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి జిల్లా లో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల అభ్యర్థులు, ఎన్నికల పరిశీలకులకు సలహాలు,సూచనలు, ఫిర్యాదులు చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని వ్యయ పరిశీలకులుగా మనోజ్ అలో ఈస్ లక్రా ఐ ఆర్ ఎస్, 7337047775, ధ్రువ భోళా ఐ ఎ అండ్ ఏ ఎస్, 7337047778 , జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా ఐ ఎ ఎస్, 7337047776, పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ శ్రీ రామేశ్వర్ సింగ్ , ఐ పి ఎస్ , 7337209990 ఫోన్ నెంబర్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు, ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటె ఈ నంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. వీరికి కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులు ఎఫ్ -26 లో జనరల్, వ్యయ, పోలీస్ అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా ఐ ఎ ఎస్ ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తీ చేసినట్లు పరిశీలకులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి పార్లమెంట్ నియోజక వర్గానికి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులు పరిశీలిస్తారని, ఎన్నికలు ముగిసేంత వరకు వీరు జిల్లాలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా పోలింగ్ కు సన్నద్దం కావాలి......

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




రాజన్న సిరిసిల్ల జిల్లా,
24 ఏప్రిల్ 2024,
ప్రజాబలం ప్రతినిధి,
పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధలి
ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలను సన్నద్ధం చేయాలిలి
ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటులి
ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలులి
పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్లి
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.
బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఏప్రిల్ 26వ తేదీ నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.
పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.
పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
ఈవీఎం యంత్రాల పై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు.
ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపోందించి, ఇంటి వద్ద ఓటింగ్ దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు.
ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్దం చేయాలని సూచించారు.
13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.
మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలీంగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు.
పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి అనుమానాలకు దారి తీసే విధంగా అధికారుల వ్యవహారం ఉండవద్దని అన్నారు.
సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, సీపిఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన ఆరుగొలను వైసీపీ నేతలు

తాడేపల్లిగూడెం. కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆరుగొలను గ్రామానికి చెందిన అడపా సూరిబాబు నార్నికార్తీక్ అడప వాసు, రూరల్ మండలం అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు బొలిశెట్టి నివాసంలో జనసేన పార్టీలో చేరారు. వీరిని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామపంచాయతీ నిధులను దారిమల్లించి పంచాయతీల్లో అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం ఎనిర్వీర్యం చేసిందని గ్రామానికి సేవ చేద్దామన్న స్థానిక నాయకుల తీర్చుకోలేని స్థితిలో పార్టీని వీడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.

# ఆర్థిక సహాయం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 : బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బుధవారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన మగ్గిడి లాస్మయ్యా చిన్న కూతురి వివాహానికి అక్కల సుధాకర్ తండ్రి పెద్దయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది,అదె గ్రామంలో కన్నెపల్లి గ్రామానికి చెందిన మాగ్గిడి లస్మయ్యా చిన్న కూతురి వివాహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ హాజరు అయ్యి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బందెల రవి గౌడ్,నాయకులు గడి కొప్పుల సురేందర్,మాజీ సర్పంచ్ గడిగొప్పుల రజిత గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడిని ఆశీర్వదించండి నామ నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం) ఖమ్మం ఖమ్మం జిల్లా రైతు బిడ్డను మీ వాడిని 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గా నామ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియా పాయింట్ లో మాట్లాడారు మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు ప%శీ% పంపించాలని కోరుతున్నానని తెలిపారు. తెలంగాణా బిల్లు పై మొదటి ఓటు వేసి తెలంగాణ సాధించిన దగ్గర నుంచి రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు. కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ ఇచ్చి, మీ వద్దకు పంపారు.. మళ్లీ మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం పార్లమెంటు లో కొట్లాడతానని, జిల్లా గొంతుకను వెలుగెత్తి చాటుతానని చెప్పారు. మచ్చలేని వ్యక్తిత్వం ఉన్న తనను ఎవరూ వేలెత్తి చూపించలేని తనను మళ్లీ గెలిపించి, ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఇంటి లో,ఆఫీసులో కుల,





మతాలు, వర్గాల కతీతంగా అందర్నీ కలుపుకుపోయి పనులు చేశానని చెప్పారు. కేసీఆర్ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించేందుకు మంచి మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని, అందరికీ అందు బాటులో ఉండే తనను ఆశీర్వదించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం) ఖమ్మం బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్ కుమార్ ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు జిల్లా కోర్టు లోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు ప్రధాన న్యాయమూర్తి అందించిన సేవలను కొనియాడుతూ ఆయనను ఘనంగా సత్కరించారు

# మునిగేపల్లి ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం ఖమ్మం మునిగేపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రజలు 3రోజులుగా శ్రీ ముత్యాలమ్మ వారి గుడిప్రతిష్ఠ ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి నూతనంగా నిర్మించిన గుడిలో విగ్రహాన్ని ప్రతిష్ట చేసినారు.ఈ సందర్భంగా ముఖ్య అధితిగా వచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు రామా శ్రీను పాల్గొని వేదపండితులతో ఆశీర్వాదం తీసుకొని అమ్మవారిగుడి ప్రతిష్ఠకు తనవంతు సహాయకరంగా 50,000 రూపాయలు అలయకమిటి వారికి అందచేసినారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల మోహన్, ఆలయ కమిటీ సభ్యులు గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు(ఆటో),గుగ్గిళ్ల బొందయ్య, గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు(కలెక్టర్),గుగ్గిళ్ల వెంకటినారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు ఆసుపత్రి.




జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 24జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మమత హాస్పిటల్ లో నిరుపేద రోగుల రక్తం తాగుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బాధితులు తెలిపారు. జమ్మికుంట పట్టణ మరియు గ్రామీణ ప్రాంత నిరుపేద రోగులు ఆసుపత్రికి రాగానే టెస్టుల పేరుతో పెట్టుకొని వేలకు వేలు దోచుకుంటున్నారు. ప్రాణాల మీద ఆశతో ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ఉంటాయో లేవో ప్రాణం కంటే ఏమి ఎక్కువ అని అప్పు చేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే నిరుపేద రోగులు టెస్టుల కొరకు తమ రక్తాన్ని శాంపిల్స్ తీసుకొని నిర్లక్ష్యం గా వ్యవహరించి శాంపిల్స్ మిస్ అయ్యాయని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పట్టణానికి చెందిన మహిళ థైరాయిడ్ టెస్ట్ కోసం రక్త నమూనా ఇవ్వగా, 20 రోజులు మండుటెండలో ఆస్పత్రి చుట్టూ తిప్పుకొని, చావు కబురు చల్లగా చెప్పినట్టు శాంపిల్ పోయింది మళ్లీ రక్తం ఇవ్వండి అని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు. సదరు రోగి రిపోర్టు అందకపోవడంతో సరైన చికిత్స అందక మరింత అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. రోగుల పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న మమత హాస్పిటల్ యజమాన్యంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య పరిషత్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.



# నామ ను గెలిపించి కాంగ్రెస్ అంతు చూడాలి హరీష్ రావు

## గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి

## రుణ మాఫీ పై రేవంత్ మాట నిలబెట్టుకోవాలి

## క్షేత్ర స్థాయి లోనే అంతా పని చేయాలి : నామ నాగేశ్వరరావు



ఖమ్మం లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం) ఖమ్మం నామ గెలిస్తేనే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఆమలవుతాయి.. గడప గడపకు వెళ్ళండి ప్రతి తలుపు తట్టి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి నామ నాగేశ్వరరావు విజయానికి నడుం బిగించాలని బీఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక ముఖ్యుడు, మాజీ మంత్రి ,పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీశ్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం సీక్వెల్ క్లబ్ లో బుధవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నామను మంచి మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని హరీష్ రావు అన్నారు.ప్రజా పాలనను గాలికి వదిలి , ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. నామకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తే ఆ పార్టీకి కనువిప్పు కలుగుతుందన్నారు. ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేయకపోతే సీఎం రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటపై ఈ నెల 26న అమరవీరుల స్తూపం వద్ద ప్రమాణానికి తాను సిద్దమని, రేవంత్ కూడా అందుకు సిద్ధమా అని సవాల్ చేశారు. కాంగ్రెస్ పరిస్థితి పనికి ముందు ఓడ మల్లప్ప పని అయిన తర్వాత బోడ మల్లప్ప అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ వి తుపాకీ రాముడి మాటలన్న సంగతిని ప్రజలు గ్రహించారని అన్నారు. అందుకే గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని అన్నారు. ఎవరెన్ని చేసినా నామ నాగేశ్వరరావు గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. నేనే నామ అనుకుని పని చేయాలన్నారు. తెలంగాణా వాణి పార్లమెంట్ లో వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకే సాధ్యమన్నారు.అందుకే తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని అన్నారుపాల్గొన్నార ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగిన ఈ సుమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, .మెచ్చా నాగేశ్వరరావు తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్,మేయర్ నీరజ, బచ్చు విజయకుమార్, దుర్గ, బొమ్మెర రామ్మూర్తి, ఆర్జేసీ కృష్ణ, కర్నాటి కృష్ణ, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



# ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్, కేటీఆర్ ను అరెస్ట్ చెయ్యాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి







ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 : మంచిర్యాల జిల్లా మంచిర్యాలలోని నివాసంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ప్రెస్ మీట్ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాదిగ హక్కుల దండోరా నాయకుడు రేగుంట సునీల్ మాదిగ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి మద్దతు ప్రకటించిన మాదిగ హక్కుల దండోరా నాయకులు, రేగుంట సునీల్ మాదిగ మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బిజెపి దళితులకు వ్యతిరేకమని ఆర్ఎస్ఎస్ లో నిషేదించాలని గతంలో డిమాండ్ చేశారు. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ నాయకులు చెప్తున్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం తోనే దళితులకు హక్కులు కల్పించబడ్డాయి బిజెపి రాజ్యాంగాన్ని మారిస్తే మళ్లీ వెనకటి పరిస్థితి, పునరావృతం అవుతుంది. బిజెపి బిఆర్ఎస్ దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలకు పొందాలని చూస్తున్నాయి కానీ ఎన్నికల్లో మాదిగల మద్దతు కాంగ్రెస్ కే మందమరి లోనే లెదర్ పార్కును పూర్తిచేస్తే వేల మంది దళితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి లెదర్ పార్క్ పూర్తి కోసం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట ఇచ్చారు. అంతేకాకుండా మాదిగల ఆత్మగౌరవాన్ని చాటేలో గౌరవ అంబేద్కర్ భవనాలు నిర్మిస్తామన్నారు. గడ్డం వంశీ కృష్ణ మంచి విజన్ ఉన్న నాయకుడు ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వచ్చారు. ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించడానికి మాటికలంతా సిద్ధంగా ఉన్నారు. అనంతరం ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ... పెద్దపల్లి ఎంపీ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా ఐక మత్యంతో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజారిటీ సాధించడమే టార్గెట్ గా పెట్టుకున్నారు. బీఆర్ఎస్ పై విసిగి పోయిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ ను అరెస్ట్ చేయాలి. దేశ భద్రత కోసం మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేస్తారు. నా ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారు. దిగజారిపోయిన బీఆర్ఎస్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటి లు అమలు చేస్తున్నాం. ఎన్నికల తరువాత ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రూ. 2500 అందిస్తాం. పంద్రాగస్టు లోపం రైతులకు రుణమాఫీ చేస్తాం దీనిపై బ్యాంకర్లతో ప్రభుత్వం చర్చిస్తోంది, తెలంగాణలో వారు వనసైడు అన్నట్టు ఉంది రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తాం, బీజేపీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. రాష్ట్రానికి రావాల్సిన ఫండ్స్ కూడా పూర్తిగా ఇవ్వట్లేదు. కేంద్రంలో బీజేపీ మళ్ళీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఒరిగేదిమే లేదు. మాకు పదవులు ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల మధ్యనే ఉన్నాం. సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మందమర్రి లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేశాం, చెన్నూర్ లో త్వరలోనే ఏర్పాటు చేస్తాం. సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటు చేస్తాం. జైపూర్ పవర్ ప్లాంట్ లో 800 మెగావాట్ల యూనిట్ ఏర్పాటు చేస్తాం. 80 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇస్తాం. మందమర్రి లో లెదర్ పార్క్ ను త్వరలోనే ప్రారంభిస్తాం. మాదిగలకు కమ్యూనిటీ హాళ్లు కట్టిస్తాం. ఇంత కన్నా ముందు పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ... పెద్దపల్లి నియోజకవర్గంలో కాక కుటుంబానికి 60 ఏళ్లకు పైగా అనుమానం ఉంది. కాకా వెంకటస్వామి సింగరేణి కష్టాల్లో ఉన్నప్పుడు 450 కోట్ల లోన్ ఇప్పించి శాఖలో ఉన్న లక్ష ఉద్యోగులను కాపాడారు. జైపూర్ లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ పునరుద్ధరణకు కాకా కృషి చేశారు. పెన్షన్లు పి డి ఎస్ సిస్టం కాకా కృషి ఫలితమే, కార్మికుల కష్టాల్లో ఉన్నప్పుడు వారికి కాకా వెంకటస్వామి, వివేక్ వెంకట స్వామి, వినోద్ అండగా ఉన్నారు. బ్రిటిషర్ల విభజించు పాలించ సిద్ధాంతాన్ని బిజెపి బిఆర్ఎస్ తెలంగాణలో ఫాలో అవుతున్నాయి. దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందడానికి కుట్ర చేస్తున్నాయి, కాకా కుటుంబం కులమతాలకు అతీతం. పేదలకు సేవ చేయడమే మా లక్ష్యం బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకుంది. దళితులను మోసం చేసింది. ఇండస్ట్రియల్ లిస్టు గా నా జీతం డబ్బులతో కంపెనీని స్థాపించి 500 మందికి ఉద్యోగాలు కల్పించాను. అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన యువకులే ఎక్కువమంది ఉన్నారు. బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమిని అంగీకరించారు. అందుకే నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. కాకా కుటుంబానికి పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉన్నాము విశాఖ చారిటబుల్ ట్రస్ట్ కాకా వెంకటస్వామి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం నన్ను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా శ్రీ రాముల వారి రథోత్సవ ఊరేగింపు.


### రథోత్సవంపైన అర్చకులు వేదపండితులు ఉండాలి.
### తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల తీర్మానం :-





తూప్రాన్, ఎప్రిల్, 24 ప్రజాబలం న్యూస్ :- మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ రాములగడ్డ పై స్వయంభువుగా వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీశ్రీశ్రీ సీతారాముల విమాన రథోత్సవం ఘనంగా బుదవారం ఉదయం అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తుల హర్షధ్వానాలు, మంగళ వాయిద్యాలు, బాజా భజంత్రీలు భక్తుల కోలాహలం మధ్య జై శ్రీరాం, జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ రామచంద్రుల వారి అనుగ్రహం ఉంటే అన్ని విధాల తూప్రాన్ పట్టణ అభివృద్ధి జరుగుతుందని ప్రగాఢ విశ్వాసం తో భక్తి ప్రపత్తులతో ఆలయ రథోత్సవ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ లు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇంత చక్కటి అవకాశం ను దైవ భక్తి, చింతన ఉన్న ప్రజల కోసం ప్రగతి కోసం ఇక మీద ప్రతి సంవత్సరం రథం పై కేవలం వేద బ్రాహ్మణులు మాత్రమే కూర్చొనే సంపాదాయానికి శ్రీకారం చుట్టారు. రథం పై ప్రజా ప్రతినిధులు కానీ, పని బాటల వారు కానీ ఇతర భక్తులు కానీ ఎవరుకూడా ఎక్కకుండా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణల అధ్యక్షతన కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలు, భక్తులు సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిర్ణయం తో ఒక నూతన సంప్రదాయ పద్ధతికి అందరూ మద్దతు తెలిపారు. పైగా చైర్మన్ జ్యోతి కృష్ణ లను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. పురాతన కాలంలో వెలసిన మహిమగల రామాలయం మందిరం వద్ద శ్రీ రాముల వారి రథోత్సవ కార్యక్రమం స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ కౌన్సిలర్లు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. దేవుని కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా జరగాలని ఆశిస్తూ నూతన సాంప్రదాయం, నూతన నాందికి శ్రీకారం చుట్టారు. రాముల వారి రథోత్సవం పై అర్చకులు, వేద పండితులు మాత్రమే కూర్చోవాలని, సంప్రదాయబద్ధంగా నిత్యం దైవారాధనతో ఉంటారని, పద్ధతి ప్రకారం భక్తితో పూజిస్తే తూప్రాన్ పట్టణ అభివృద్ధికి దేవుని యొక్క అనుగ్రహం ఉంటది అని ఆశిస్తూ స్థానిక కౌన్సిలర్ లు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సమక్షంలో తీర్మానం చేసి పురోహితులను బ్రాహ్మణులను రథోత్సవం పైకి ఆహ్వానించి రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడీప్యాక నారాయణ గుప్త, పల్లేర్ల రవీందర్ గుప్త, నర్సోజి , గ్రామ పెద్దలు గడ్డం సత్తయ్య , మామిండ్ల లింగం, తూప్రాన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు లెక్చరర్ శ్రీనివాస్ చారి, తిమ్మాపురం నరసింహులు ముదిరాజ్, దుర్గం నాగేష్, ధనరాజ్, బొల్లు నాగులు, మామిండ్ల శ్రీనివాస్ , బాయికాడీ వెంకటేష్, నర్సింలు, అనిల్, నవీన్ చారి, వివిధ కుల సంఘాల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినుల ప్రతిభ




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 : తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు విజయ బావుటా ఎగరవేశారని ప్రిన్సిపల్ ఎం.లలిత కుమారి పేర్కొన్నారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ గ్రూపులో కుమారి జీ. మల్లేశ్వరి 986/1000 మార్కులతో, ఇంటర్ సెకండియర్ బైపీసీ గ్రూపులో కుమారి కామెర రంజిత 989/1000 మార్కులతో, ఇంటర్మీడియట్ సెకండియర్ ఒకేషనల్ గ్రూప్ లో కుమారి తమ్మ అలేఖ్య 994/1000 మార్కులతో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ఒకేషనల్ గ్రూపులో కుమారి సీ హెచ్. అక్షయ 496/500 మార్కుల తో టాపర్ లు గా నిలవగా, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ఎంపీసీ గ్రూప్ లో కుమారి చిట్ల అస్మిత 467/470 మార్కులతో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము బైపిసి గ్రూపులో కుమారి కోరం అక్షిత 437/440 మార్కులతో కళాశాల టాపర్స్ గా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి నులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జి మౌనిక, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ కార్యకర్తలు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సీటుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు నామినేషన్ కు గడువు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండగా ఇంతవరకు అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థులు గా ఇతర జిల్లాలకు చెందిన వారి పేర్లు వినిపిస్తున్నాయి దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన వారికే టిక్కెట్ కేటాయించేలా చూడాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేశారు పార్టీని పటిష్ట పరిచేందుకు ఏళ్ల తరబడి కృషి చేసిన వారికి పార్లమెంట్ టిక్కెట్ వచ్చేలా చూడాలని వారు కోరారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com